సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సంపుటి 19 | సంచిక 44
గురువారం | 4 డిసెంబర్ 2025 | విజయవాడ
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం శుద్ధ చతుర్దశి ఉ.7.42, పూర్ణిమ తె.5.21, వర్జ్యం తె.6.06 నుంచి
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.59 నుంచి 10.43 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

● 26వేల దిగువకు నిఫ్టీ ● 31.46 పాయింట్ల నష్టం చూసిన సెన్సెక్స్ ● మరోసారి ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి ఫ్లాట్‌గా ముగిశాయి. ఆర్‌బీఐ ఎంపీసీ వేళ మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ నెల 5న ఆర్‌బీఐ వడ్డీ రేట్లపై ప్రకటన చేయనుంది. దీంతో వరుసగా నాలుగోరోజూ సూచీలకు నష్టాలు తప్పలేదు.

## నేటి నుంచి పుతిన్ భారత్ పర్యటన

● రెండ్రోజుల పాటు పర్యటించనున్న రష్యా అధినేత, చుట్టూ కమాండోస్?- స్నైపర్స్, ఏఐ నిఘా ● పుతిన్ కోసం 5 అంచెల భద్రతా వలయం రెడీ ● భారత్‌కు చేరుకున్న రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ టీమ్ ● రంగంలోకి నాలుగు డజన్లకుపైగా రష్యన్ కమాండోలు డ్రోన్లు, కెమెరాలతో నిత్యం పర్యవేక్షణ


6లో

### బెంగాల్‌లో ఎస్ఐఆర్
# చేసి తీరుతాం

● అర్హత ఉన్న ఓటర్లను చేర్పించండి ● అనర్హులను జాబితా నుండి తొలగించేలా చూడండి ● విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని ఎంపీలకు ప్రధాని హితబోధ ● పశ్చిమ బెంగాల్ ఎంపీలతో మోడీ ప్రత్యేక సమావేశం


6లో

పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

### వ్యవసాయం లాభసాటికి
# పంచసూత్రాలు

● ఆహార అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలి ● వ్యవసాయ అనుబంధ రంగాలపైనా రైతన్నలు దృష్టి పెట్టాలి ● అంతర పంటలతో అధిక ఆదాయం ● విద్యుత్ ఛార్జీలు పెంచబోం ● గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు...ఖజానా ఖాళీ చేశారు ● రైతన్నా.. మీకోసం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ● అంతరపంటల పరిశీలన, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం


2లో

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచసూ త్రాలపై అవగాహన కల్పించేందుకే రైతన్నా...మీకోసం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొ న్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రతి ఇంటికీ తాగునీరు

● ప్రతీ పంటకు సాగు నీరు మా లక్ష్యం ● గాంధీజీ గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా గ్రామాల అభివృద్ధి ● రూ.122 కోట్లతో రహదారులకు మహర్దశ ● రోల్ మోడల్‌గా అద్దంకి నియోజకవర్గం ● రూ.57 కోట్లతో రక్షిత తాగునీరు పథకం ● ముంపు గ్రామాలకు పూర్తి స్థాయి మౌలిక వసతులు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి


2లో

గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను ఆదర్శంగా తీసుకుని అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని ముంపు గ్రామమైన యర్రబాలెం గ్రామంలో బుధవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

### రూ.28,039 కోట్లతో
## 39 ప్రాజెక్టు పనులు

### లోక్‌సభలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి


2లో

రాష్ట్రంలో జరుగుతున్న వివిధ రైలు మార్గాల ప్రాజెక్టులకు ఈఏడాది మార్చి నాటికి రూ.28,039 కోట్ల రూపాయలను వ్యయం చేసినట్లు కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వినీ వైష్ణవ్ లోకసభలో వెల్లడించారు. మచిలీపట్నంకు చెందిన జనసేన లోకసభ సభ్యుడు బాలశౌరి వల్లభనేని అడిగిన ప్రశ్న (నంబర్ 48)కు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ మచిలీపట్నం-రేపల్లే మధ్య 45.30 కిలోమీటర్లు, మచిలీపట్నం-నర్సాపూర్ మధ్య 74 కిమీలు, రేపల్లె-బాపట్ల మధ్య 46 కిమీలు, గూడూరు-విజయవాడ నాల్గవ రైలు మార్గ నిర్మాణానికి 293 కిమీలు, విజయవాడ బైపాస్ లైన్ (ఇందుపల్లి-దుగ్గిరాలమధ్య)49 కిలోమీటర్ల నూతన రైలుమార్గాల నిర్మాణానికి సర్వే మంజూరు.

### దిత్వా తుఫాను నేపథ్యంలో
## ఏపీ ప్రభుత్వం అప్రమత్తం


2లో

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

రాష్ట్రంలో దిత్వా తుఫాను నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రెండు రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండాలన్నారు.

### అంతే ఇంతే!




మరి అత్తగారి భూమి ఎక్కడో...

### అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల
## కుటుంబాలకు భరోసా

● సాంత్వన పథకం కింద రూ. 3 లక్షల ఎక్స్ గ్రేషియా ● సాంత్వన పథకం కింద రూ.5 కోట్లతో నిధి ● దేశంలో ఏ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఇలాంటి పథకం లేదు ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి


2లో

### రైతులు దేశానికి
# వెన్నుముక

● ఎన్డీయే ప్రభుత్వంలో రైతులకు అత్యధిక ప్రాధాన్యత ● రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది ● కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హోమ్ మంత్రి ● యస్ రాయవరం మండలంలో హోమ్ మంత్రి అనిత పర్యటన

రైతన్న మీకోసం రైతు వారోత్సవాలలో భాగంగా హోం మంత్రి వంగలపూడి అనిత బుధవారం యస్ రాయవరం మండలంలోని గుడివాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు.


3లో

### అట్టహాసంగా ఉద్భవ్-2025
# వేడుకలు ప్రారంభం

● కేఎల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉద్భవ్-2025 ● 22 రాష్ట్రాలలోని 405 ఏకలవ్య మోడల్ పాఠశాలలు ● పలు రాష్ట్రాల విద్యార్థులకు వారి నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం మరియు సృజనాత్మక ప్రతిభను పెంచడానికి గొప్ప వేదిక ఉద్భవ్-2025 ● గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

గిరిజన విద్యార్థుల కళా నైపుణ్యాలను జాతీయ స్థాయిలో చాటి చెప్పడమే కాకుండా వారి యొక్క అంతర్గత ప్రతిభను వెలికి తీయడం కొరకు కేంద్ర ప్రభుత్వం సహకారంతో కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉద్భవ్ ఉత్సవాలలో భాగంగా ఆరవ సంవత్సరం నిర్వహిస్తున్న ఉద్భవ్-2025 వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతం లోని కే ఎల్ విశ్వ విద్యాలయం వేదిక అయ్యింది.


2లో




# వ్యవసాయం లాభసాటికి పంచసూత్రాలు

- ఆహార అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలి
- వ్యవసాయ అనుబంధ రంగాలపైనా రైతన్నలు దృష్టి పెట్టాలి
- అంతర పంటలతో అధిక ఆదాయం ● విద్యుత్ ఛార్జీలు పెంచబోం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు...ఖజానా ఖాళీ చేశారు
- రైతన్నా..మీకోసం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అంతరపంటల పరిశీలన, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే రైతన్నా...మీకోసం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోందని చెప్పారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. అంతకముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'వ్యవసాయమే మన బలం. రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయ, అనుబంధ రంగా లపైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి**

మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. వ్యవసాయం లాభసాటిగా మారాలి. రైతుకు గిట్టుబాటు ధర రావాలి. తెలంగాణలో 60 శాతం సర్వీస్ సెక్టార్ ఉంది. అక్కడ వ్యవసాయంలో వచ్చే ఆదాయం 14 శాతంగా ఉంది. వ్యవసాయం, అనుబంధ రంగాలు మన రాష్ట్ర %+ూణూ% లో 34 శాతం వాటా కలిగి ఉన్నాయి. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలి. అలాగే భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతాం. పెన్నాకూ తీసుకెళతాం. ఈ ఏడాది 7 వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోయింది. కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది. ఇందులో 200 టీఎంసీల నీరు మనం వాడుకోగలిగితే కరువు అన్నమాటే వినపడదని సీఎం అన్నారు.

**కృష్ణా-గోదావరి అనుసంధానంతో ప్రతి ఎకర్రాకు నీళ్లు**

భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. పోలవరం రైట్ కెనాల్ నుంచి నీరు ఇస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. రాష్ట్రమంతటా డిసెంబర్ 1 నాటికి 6.8 మీటర్ల భూగర్భ జలాలు రాగా తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయి. అందుకు ఇక్కడున్న భూమే కారణం. కరువు ఎక్కువగా ఉండే సీమలోని నంద్యాల జిల్లాలో 4 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రం మొత్తం మీద తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాలో భూగర్భ జలాలు తగ్గాయి. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. ఈ రెంటిని అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం. ఈ ఏడాది రిజర్వాయర్లలో 900 టీఎంసీల నీరు ఉంది. 700 టీఎంసీల వరకూ భూగర్భ జలాలు ఉన్నాయి. 20 లక్షల పంప్ సెట్లు ఉన్నాయి. సాగు, తాగుతో పాటు పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**డిమాండ్ ఉన్న పంటల సాగుతో ఆదాయం**

రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి. వినూత్న పద్ధతుల్లో విభిన్న పంటలు పండించాలి. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్ధతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలి. వ్యవసాయ రంగాన్ని రీ-ఓరియేంటేషన్ చేస్తాం. యూనివర్సిటీల్లో చేస్తున్న పరిశోధనలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి. పామాయిల్ సాగులో టెక్నాలజీ ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ఆనాడు పామాయిల్ సాగును ఎన్టీఆర్ ప్రోత్సహించారు. సాగు కోసం మొదటిసారిగా మలేషియా నుంచి మొక్కలు తెప్పించారు. నేడు ప్రపంచీకరణతో మొత్తం మారింది. ఎక్కడో ఉక్రెయిన్ లో జరిగిన యుద్ధం మన పంటలపై ప్రభావం చూపుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు కోపం వస్తే మన రొయ్యి ఎగిరిపోయే పరిస్థితి వచ్చింది. ఇథనాల్ తయారీ కోసం కేంద్ర ప్రభుత్వాలు మొదట మొక్కజొన్న సాగును ప్రోత్సహించాయి. తర్వాత పాలసీ మారడంతో ఇథనాల్ తయారీకి 40 శాతం వరి నూకలు, 60 శాతం జొన్నలు వాడుతున్నారు. దీంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గి రైతులు నష్టపోయారు. అలాగే డిమాండ్ ఉందని హెచ్డీ బర్లీ పొగాకు భారీగా సాగు చేశారు. తర్వాత మార్కెట్ పడిపోయింది. అంతర్ పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయి. ఎరువుల వాడకం ఎక్కువగా ఉంటే ఖర్చు పెరిగిపోతుంది. చిత్తూరు జిల్లాలో కొందరు రైతులు మామిడి పండ్లకు పురుగు పట్టకుండా కవర్ పెట్టి జాగ్రత్తలు తీసుకోవడంతో మంచి లాభాలు పొందారని సీఎం తెలిపారు.

**ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం పదిలం :** టెక్నాలజీ వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఒక పంట వరి వేసినప్పటికీ మరో పంటగా హార్టికల్చర్‌కు వెళితే ఆదాయం పెరుగుతుంది. నియోజ కవర్గానికి ఒక ఎంఎస్ ఎంఈ పార్కు పెడుతున్నాం. రైతులు పండించిన పంటను నేరుగా వినియోగదారునికి విక్రయి ంచేలా చర్యలు తీసుకుంటున్నాం. నేడు రైస్ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కాబట్టి వరితో పాటు ఇతర పంటలపై రైతులు దృష్టి పెట్టాలి. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తున్నాం. సీమలో 18 రకాల పంటలు, పండ్లు పండుతున్నాయి. ఎడారిలో పండే ఖర్జూరాలనూ వాళ్లు పండిస్తున్నారు. కాఫీ నుంచి కోకో వరకు, బత్తాయి నుంచి బొప్పాయి వరకు, పట్టు నుంచి పసుపు వరకు...పామాయిల్ నుంచి శనగ వరకు, అగ్రికల్చర్ నుంచి ఆక్వాకల్చర్, హార్టికల్చర్ వరకు....మన దగ్గర పండని పంటలేదు, మన దగ్గర దొరకని ఫలం లేదు. మారిన పరిస్థితులకు అనుగు ణంగా ముందుకెళ్లాలి. డైరీ, పౌల్ట్రీ...మీట్ లో రూ.2 లక్షల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. హార్టికల్చర్ లో రూ.లక్షా 85 వేల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. చేపలు, రొయ్యల సాగుతో రూ.లక్షా 45 వేల ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో కేవలం రూ.50 వేల ఆదాయమే వస్తుంది. ఒకప్పుడు అరకు కాఫీ ఎవరికీ పెద్దగా తెలీదు. మనం ఇచ్చిన ప్రోత్సాహంతో నేడు అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్ గా మారింది. ఏపీ రైతు తెలివైనవాడు. నీళ్లు ఎక్కడుంటే అక్కడ మన రైతు ఉంటారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణతో పాటు ఆఫ్రికా వంటి దేశాల్లోనూ వ్యవసాయం చేస్తున్నారని సీఎం అన్నారు.

**గత పాలకులు ఖజానా ఖాళీ చేశారు**

గడిచిన ఐదేళ్లలో పాలన ఎలా ఉందో మనం చూశాం. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. ఖజానా ఖాళీ చేశాడు. కనీసం అప్పు దొరకని పరిస్థితి. తాము దక్కించుకోవాల్సిన భూమిని దక్కించుకోలేకపోతే... ఆ భూములను లిటిగేషన్లో పెట్టేవారు. అలాంటి భూములను 22-ఎ జాబితాలో చేర్చే వారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పలికారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అద్భుత విజయం అందించారు. అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నాం. సూపర్ సిక్స్ తో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కున్నాం. తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే పౌర సేవలు అందిస్తున్నాం. కరెంటు చార్జీలు పెంచబోమనే మాటకు కట్టు బడి ఉన్నాం. వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు పడ్డ రోడ్లన్నీ మరమ్మతులు చేస్తాం. ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని కేంద్రాలనే ప్రాజెక్టును తీసుకొచ్చామని సీఎం తెలిపారు.

**విమర్శలు సహజమే :** నాడు నేను ఐటీని ప్రోత్సహించినప్పుడు విమర్శలు చేశారు. డ్వాక్రా సంఘాలు పెట్టినప్పుడు హేళన చేశారు. కానీ నేడు వాటి ఫలితాలు ఎలా ఉన్నాయో చూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు కట్టుబడి ఉన్నాం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



# అట్టహాసంగా ఉద్భవ్-2025 వేడుకలు ప్రారంభం



- కేఎల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఉద్భవ్-2025 ● 22 రాష్ట్రాలలోని 405 ఏకలవ్య మోడల్ పాఠశాలలు ● 1644 మంది విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వనున్న ఆంధ్రప్రదేశ్.
- పలు రాష్ట్రాల విద్యార్థులకు వారి నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం మరియు సృజనాత్మక ప్రతిభను పెంచడానికి గొప్ప వేదిక ఉద్భవ్-2025 ● గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గిరిజన విద్యార్థుల కళా నైపుణ్యాలను జాతీయ స్థాయిలో చాటి చెప్పడమే కాకుండా వారి యొక్క అంతర్గత ప్రతిభను వెలికి తీయడం కొరకు కేంద్ర ప్రభుత్వం సహకారంతో కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ గత ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉద్భవ్ ఉత్సవాలలో భాగంగా ఆరవ సంవత్సరం నిర్వహిస్తున్న ఉద్భవ్-2025 వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతం లోని కే ఎల్ విశ్వ విద్యాలయం వేదిక అయ్యింది. డిసెంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్న వేడుకల్లో భాగంగా బుధవారం జరిగిన ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమం కేవలం వేడుక మాత్రమే కాదని మన రాష్ట్రం మరియు ఇతర రాష్ట్రాల విద్యార్థులకు వారి నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం మరియు సృజనాత్మక ప్రతిభను చూపించడానికి ఒక వేదిక అని అన్నారు. ఈ వేదిక ద్వారా విద్యార్థుల్లో వారి ఆలోచన సామర్థ్యంలో మార్పును తీసుకురావచ్చని అంతే కాకుండా కొత్త వ్యక్తులతో పరిచయాలను పెంచుకోవచ్చని తెలిపారు. ఈ 2025 సంవత్సరం చాలా ప్రత్యేకమైనదని, ఎందుకంటే దేశం వ్యాప్తంగా 22 రాష్ట్రాలలోని 405 ఏకలవ్య మోడల్ పాఠశాలల నుండి వచ్చిన 1644 మంది విద్యార్థులకు నేడు మన రాష్ట్రం రాజధాని అమరావతిలోని ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంలో ఆతిథ్యం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్నీ మన రాష్ట్రానికి రావడానికి కారణమైన మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియచేశారు. అంతే కాకుండా గిరిజన మరియు వెనుకబడిన సామాజిక వర్గాల విద్యార్థుల భవిష్యత్తు కోసం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కష్టపడుతున్నారని, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు . దీని ద్వారా విద్యార్థులకు మంచి సౌకర్యాలు, శిక్షణ మరియు వారి డాక్టర్లు, ఇంజనీర్లుఅవ్వాలనే వారి కలలను చేరుకోవడానికి సమాన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గెలుపు అనేది గొప్ప విషయం కానీ పోటీ లో పాల్గొనడం కూడా అంతే ముఖ్యమని కాబట్టి ప్రతి కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ మరియు ప్రదర్శన కనబరచాలని విద్యార్థులకు సూచించారు. దీని వలన విద్యార్థులకు అనుభవం మరియు ధైర్యం లభిస్తుందని తెలిపారు. ఈ ఉద్భవ్-2025 వేడుకలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తూ మరియు వారి బలమైన మద్దతు ఇస్తూ విద్యార్థుల పురోగతికి నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు . ఈ ఉద్భవ్ 2025 ఉత్సవానికి మిమ్మల్ని ఆహ్వానించడానికి చాలా సంతోషిస్తున్నానని ఈ వేడుకలు విజయవంతం కావాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం హాజరయ్యి ఉద్భవ్ 2025ను వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి మల్లికార్జున నాయక్ ఐఏఎస్, నెస్ట్ కమిషనర్ అజిత్ కుమార్ శ్రీ వాత్సవ, గిరిజన గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి గౌతమీ ఐఏఎస్, నెస్ట్ సహాయ కార్యదర్శి బిపిన్ చంద్ర రాథోడ్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ, కే ఎల్ యూనివర్సిటీ ఉప కులపతి జి.పి .ఎస్ వర్మ, రాష్ట్ర లిడ్క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, %ూ.ు%. కమిషన్ చైర్మన్ చల్లా బొజ్జి రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ హస్సన్ బాషా వంటి ప్రముఖులు హాజరయ్యారు.

# అనారోగ్యంతో మరణించిన వసతి గృహాల విద్యార్థుల కుటుంబాలకు భరోసా

- సాంత్వన పథకం కింద రూ. 3 లక్షల ఎక్స్ గ్రేషియా ● సాంత్వన పథకం కింద రూ.5 కోట్లతో నిధి
- దేశంలో ఏ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఇలాంటి పథకం లేదు ● మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి/ తాడేపల్లి, డిసెంబర్ 03 : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి భరోసాగా సాంత్వన పథకం కింద కూటమి ప్రభుత్వం రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు సాంత్వన చెక్కులను బుధవారం నాడు అమరావతి తాడేపల్లిలోని %ూ్రా ాాఔ=ుఃూ% కార్యాలయంలో మంత్రి డా.స్వామి అందజేశారు. పల్నాడు జిల్లా ఆర్వేపురం అంబేద్కర్ గురుకులం 10 వ తరగతి విద్యార్థి టి.నిహారిక, ప్రకాశం జిల్లా రాచర్ల గురుకులం 10 వ తరగతి విద్యార్థిని కొరారి కర్ణ, బాపట్ల జిల్లా బాపట్ల అంబేద్కర్ గురుకులం 7వ తరగతి విద్యార్థిని బి. శ్వేత ఇటీవల దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించారు. బుధవారం నాడు వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు మంత్రి డా.స్వామి ఒక్కొక్క విద్యార్థి కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున మొత్తం రూ.9 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు బాసటగా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో రూ.5 కోట్ల నిధులు కేటాయించి సాంత్వన పథకం తీసుకొచ్చాం. అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి భరోసానిస్తున్నాం. దేశంలో మరెక్కడా లేని విధంగా పేద విద్యార్థులకు ఇలాంటి పథకం లేదు. పేద విద్యార్థుల ఆరోగ్యం,వారి కుటుంబాల సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం.




అనారోగ్యానికి గురైన విద్యార్థులను గుర్తించి వెంటనే వైద్యం అందిస్తున్నాం. ఇప్పటివరకు 30 మందికి పైగా విద్యార్థుల ప్రాణాలు కాపాడామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ బి. లావణ్య వేణి, %ూ్రా ాాఔ=ుఃూ% అడిషనల్ సెక్రటరీ సునీల్ రాజ్ కుమార్, డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు పవన్ కళ్యాణ్ నారాకోడూరు రాక



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చేబ్రోలు మండలం నారా కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రానున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ . ఈనెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అందులో భాగంగా మండలంలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్న ఈ కార్యక్రమం లో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పాల్గొననున్నట్లు తహసిల్దార్ కె శ్రీనివాస శర్మ తెలిపారు . సందర్భముగా బుధవారం తెనాలి సబ్ కలెక్టర్ పాఠశాలలోని కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను ఆమె సందర్శించి పరిశీలించారు.

## దిత్వా తుఫాను నేపథ్యంలో
# ఏపీ ప్రభుత్వం అప్రమత్తం



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, డిసెంబర్ 03 : రాష్ట్రంలో దిత్వా తుఫాను నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం పూర్తి అప్రమత్తంగా ఉందని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రెండు రోజులపాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కోస్తా తీరం వెంబడి ఈదురుగాలులు ఇస్తాయని సూచనలు చేశారు. ఆయా ప్రత్యేకమైన ప్రాంతాలలో ప్రమాదకరమైన హెూరింగ్స్ వెంటనే తొలగించాలన్నారు. శిథిలావస్థ స్థితిలోని ఇళ్లలోని వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను ప్రమాదకరమైన ప్రాంతాలలో సిద్ధంగా ఉంచాలన్నారు. జిల్లాలో మండల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రజలు సోమవారం వరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోని రైతాంగం వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## రూ.28,039 కోట్లతో
# 39 ప్రాజెక్టు పనులు

### లోక్‌సభలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న వివిధ రైలు మార్గాల ప్రాజెక్టులకు ఈఏడాది మార్చి నాటికి రూ.28,039 కోట్ల రూపాయలను వ్యయం చేసినట్లు కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వినీ వైష్ణవ్ లోకసభలో వెల్లడించారు. మచిలీపట్నంకు చెందిన జనసేన లోకసభ సభ్యుడు బాలశౌరి వల్లభనేని అడిగిన ప్రశ్న (నంబర్ 48)కు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ మచిలీపట్నం-రేపల్లే మధ్య 45.30 కిలోమీటర్లు, మచిలీపట్నం-నర్సాపూర్ మధ్య 74 కిమీలు, రేపల్లె-బాపట్ల మధ్య 46 కిమీలు, గూడూరు-విజయవాడ నాల్గవ రైలు మార్గ నిర్మాణానికి 293 కిమీలు, విజయవాడ బైపాస్ లైన్ (ఇందుపల్లి-దుగ్గిరాలమధ్య)49 కిలోమీటర్ల నూతన రైలుమార్గాల నిర్మాణానికి సర్వే మంజూరు చేశామని..ఇందుకు సంబంధించిన ప్రాజెక్టు సమగ్ర తుది నివేదిక (డి పి ఆర్) వచ్చాకా ప్రాజెక్టులను మంజూరు తెస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఈఏడాది ఏప్రిల్ ఒకటి నాటికి రూ.70,231 కోట్ల రూపాయల వ్యయంతో 4,498 కిలోమీటర్ల మేర 12 నూతన రైలుమార్గాలు మరో 27 డబ్లింగ్ రైలు మార్గాల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. 12 నూతన రైలుమార్గాలలో 1,595 కిలోమీటర్లలో ఈఏడాది మార్చి నాటికి రూ.6,413 కోట్ల రూపాయల వెచ్చించి 199 కిలోమీటర్ల రైలు మార్గాన్ని అందుబాటులో తీసుకోవచ్చామని మిగిలిన 1,395 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే మార్చి నాటికి రూ.21,625 కోట్ల రూపాయల వ్యయంతో 27 డబ్లింగ్ రైలుమార్గాలలో 2,904 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయని, ఇందులో 979 కిలోమీటర్లను పూర్తి చేశామని మిగిలిన 1925 కిలోమీటర్ల పనులు జరుగుతున్నాయన్నారు. మొత్తంమీద 39 రైలు మార్గాల ప్రాజెక్టులకు సంబంధించిన 4,498 కిలోమీటర్లలో రూ.28,038 కోట్ల రూపాయల వెచ్చించి 1,179 కిలోమీటర్ల రైలు మార్గాలను అందుబాటులో తీసుకోవచ్చామని, మిగిలిన 3,320 కిలోమీటర్లలో పనులు జరుగుతున్నాయన్నారు తెలిపారు.

# ప్రతి ఇంటికీ తాగునీరు



అద్దంకి: గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను ఆదర్శంగా తీసుకుని అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని ముంపు గ్రామమైన యర్రబాలెం గ్రామంలో బుధవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి పై మంత్రి గొట్టిపాటి వారితో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన చివరి లబ్ధిదారునికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో ముందుకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు కూడా అదే స్ఫూర్తితో అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ కింద రూ.57.50 లక్షలతో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించే పనులు ప్రారంభించామని అధికారులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి సూచించారు. అద్దంకి నియోజకవర్గాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. లికోట్లాది రూపాయిలతో... బీటీ, సీసీ రోడ్లు.... అద్దంకి నియోజకవర్గంలోని అన్నీ రహదారులను ఆధునీకరిస్తున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అవసరం అయిన ప్రాంతాల్లో తారు రోడ్లతో పాటు సిమెంట్ రోడ్లను కూడా కొత్తగా వేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీరాజ్ శాఖకు సంబంధించి రూ.40.46 కోట్లతో బీటీ రోడ్లను, రూ.47 కోట్లతో సీసీ రోడ్లను వేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రూ.35.93 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. దీనితో పాటు రూ.11.39 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ ఉపయుక్తంగా ఉండేలా 29 కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. అదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 5468 ఇళ్ల సర్వే పూర్తయ్యిందని, మిగిలిన ఇళ్ల సర్వేను కూడా త్వరలోనే పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 20 గ్రామాల్లో విలేజ్ హెల్త్ సెంటర్ల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.7.20 కోట్లు మంజూరు అయ్యాయని, నిర్మాణ పనులు కూడా త్వరగా ప్రారంభించాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క కిలోమీటర్ రోడ్డును కూడా వేయలేదని, కనీసం గుంతలు కూడా పూడ్చలేదని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. లిముంపు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు...లి అద్దంకి పరిధిలోని ముంపు గ్రామాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. యర్రబాలెం, తమ్మవరం, అనమనమూరు, మనికేశ్వరం, దేనువకొండ, కొటికలపూడి, కుంకుబాడు గ్రామాల వారితో మాట్లాడిన ఆయన వారికి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం ముంపు గ్రామాల అభివృద్ధిని పూర్తిగా ఆపేసిందని ఆయన విమర్శించారు. ముంపు గ్రామాల అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులతో పాటు గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్వహణ, నీటి నిలుపుదల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచించారు.

# అనారోగ్యంతో మరణించిన వసతి గృహాల విద్యార్థుల కుటుంబాలకు భరోసా

- సాంత్వన పథకం కింద రూ. 3 లక్షల ఎక్స్ గ్రేషియా
- సాంత్వన పథకం కింద రూ.5 కోట్లతో నిధి
- దేశంలో ఏ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఇలాంటి పథకం లేదు : మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి/ తాడేపల్లి : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి భరోసాగా సాంత్వన పథకం కింద కూటమి ప్రభుత్వం రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబాలకు సాంత్వన చెక్కులను బుధవారం నాడు అమరావతి తాడేపల్లిలోని %ఝా ూఔ=జు×ూ% కార్యాలయంలో మంత్రి డా.స్వామి అందజేశారు. పల్నాడు జిల్లా ఆర్కేపురం అంబేద్కర్ గురుకులం 10 వ తరగతి విద్యార్థి టి.నిహారిక, ప్రకాశం జిల్లా రాచర్ల గురుకులం 10 వ తరగతి విద్యార్థిని కొారి కర్ణ, బాపట్ల జిల్లా బాపట్ల అంబేద్కర్ గురుకులం 7వ తరగతి విద్యార్థిని బి. శ్వేత ఇటీవల దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించారు. బుధవారం నాడు వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు మంత్రి డా.స్వామి ఒక్కొక్క విద్యార్థి కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున మొత్తం రూ.9 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు బాసటగా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో రూ.5 కోట్ల నిధులు కేటాయించి సాంత్వన పథకం తీసుకొచ్చాం.




అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి భరోసానిస్తున్నాం. దేశంలో మరెక్కడా లేని విధంగా పేద విద్యార్థులకు ఇలాంటి పథకం లేదు.

పేద విద్యార్థుల ఆరోగ్యం,వారి కుటుంబాల సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. అనారోగ్యానికి గురైన విద్యార్థులను గుర్తించి వెంటనే వైద్యం అందిస్తున్నాం.

ఇప్పటివరకు 30 మందికి పైగా విద్యార్థుల ప్రాణాలు కాపాడామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ బి. లావణ్య వేణి, AP SWREIS అడిషనల్ సెక్రటరీ సునీల్ రాజ్ కుమార్, డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట పిహెచ్‌సీని తనిఖీ చేసిన హెూం మంత్రి




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో :- పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హఠాత్తుగా తనిఖీ చేసిన హెూం మంత్రి అనిత, అక్కడి వైద్యులు మరియు సిబ్బంది పనితీరుపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ అందుబాటులో లేకపోవడం, విధులకు హాజరైన నర్స్ రిజిస్టర్లో సంతకం పెట్టకపోవడం, యూనిఫార్మ్ లేకపోవడం వంటి అంశాలను మంత్రి ప్రశ్నించారు. హాస్పిటల్లోని ల్యాబ్, వార్డులు, అందుబాటులో ఉన్న మందులు, అలాగే ఓపీ సేవలను స్వయంగా పరిశీలించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడం ఆమెను మరోసారి ఆగ్రహానికి గురిచేసింది.వెంటనే అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మరియు సిబ్బందికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని ఆదేశించారు. అదేక్రమంలో హాస్పిటల్ చుట్టుపక్కల ఉన్న ఆక్రమణలను పరిశీలించి, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హెూం మంత్రి అనిత ఆదేశించారు.

### 18 నెలల్లోనే 90 శాతం అమలుతో

# సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసిన చంద్రబాబు

- అంగన్వాడీలకు గ్రాట్యుటీ - డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల వడ్డీ రహిత రుణం
- మహిళా భద్రత - సాధికారతలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శం : డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మహిళా సంక్షేమం, సాధికారతలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. బుధవారం ఎన్టీఆర్ భవన్లో ఆమె ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ మహిళల అభివృద్ధినే రాష్ట్ర అభివృద్ధిగా భావిస్తారని, ఆ దిశగా "సూపర్ సిక్స్" హామీలను ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తూ "సూపర్ హిట్" చేశారని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళల పొదుపు నిధులను కూడా దోచుకుందని, వారిని కేవలం రాజకీయ కార్యకర్తలుగానే వాడుకుందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పావలా వడ్డీ రుణాలను రూ.5 లక్షలకు పెంచడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ.2-5 లక్షల వరకు వడ్డీ రహిత రుణాలు అందిస్తోందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా చిరు వ్యాపారస్తులు, విద్యార్థినులు నెలకు రూ.1,500 నుంచి రూ.3,000 వరకు ఆదా చేసుకుంటున్నారని, ఇది మహిళలకు ఎంతటి ఊరట కలిగించిందో ప్రతి మహిళా నోట వినిపిస్తోందని అన్నారు.

"తల్లికి వందనం" కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ సహాయం అందేలా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశామని, ఇది దేశంలోనే అరుదైన కార్యక్రమమని పేర్కొన్నారు. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల 1వ తేదీ ఉదయం 6 గంటలకల్లా ఇంటింటా పింఛన్లు అందేలా చేయడం ద్వారా మహిళల కళ్లల్లో వెలుగులు నింపామని చెప్పారు. అంగన్వాడీ రంగంలో గత ప్రభుత్వం 54 రోజుల ధర్నాని కిరాతకంగా అణిచివేసిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం 8 నెలల్లోనే దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న గ్రాట్యుటీని అమలు చేస్తూ 2025-26 బడ్జెట్లో రూ.60 కోట్లు కేటాయింపు చేసిందని ప్రకటించారు. గుజరాత్, కర్ణాటక తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. అంగన్వాడీ వర్కర్ల జీతాలను రూ.250 నుంచి రూ.11,500కు పెంచింది చంద్రబాబు నాయుడేనని, గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు.

మహిళల భద్రత కోసం "శక్తి" యాప్, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పుడు రాష్ట్రంలో ప్రతి మహిళా స్వేచ్ఛగా, భయం లేకుండా రోడ్లపై తిరుగుతోందని ఆనందం వ్యక్తం చేశారు.

"చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ మహిళలను తన మానస పుత్రికలుగా భావిస్తారు. మహిళా అభివృద్ధి జరిగితేనే ఆంధ్రప్రదేశ్ బాగుంటుందనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. రాబోయే రోజుల్లో మహిళా సంక్షేమానికి మరింత ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని" ఆచంట సునీత తెలిపారు.

## పీపీపీ విధానంలో పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పీపీపీ) విధానంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నిర్ణయంపై వైఎస్ఆర్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తున్న విమర్శలను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్రంగా ఖండించారు. ఈ పీపీపీ విధానం పేద వర్గాలకు శాపం కాదని అనేక లాభాలను చేకూర్చే వరమని ఆయన స్పష్టం చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలోని పేద వర్గాలు, దళిత వర్గాలు, నానా విధాల జబ్బులతో బాధపడేవారికి మేలు జరగాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు గారు ఈ సముచిత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. దీనికి విరుద్ధంగా పేదవాడు రోజురోజుకూ పేదవాడిగానే కృంగిపోవాలి, ధనవంతుడు అత్యున్నత స్థాయికి చేరుకోవాలి అన్నదే జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలి అని విమర్శించారు. ప్రైవేట్ భాగస్వామ్యం ఉన్నా, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉండే ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు, పరీక్షలు ఉచితంగా అందుబాటులోకి వస్తాయి. పెద్ద ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు పెట్టే వైద్యం ఇక్కడ ఫ్రీగా దొరుకుతుంది. జగన్ హయాంలో 15-16 ఏళ్లు పట్టే ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణాలు, పీపీపీ ద్వారా కేవలం రెండేళ్లలోనే పూర్తవుతాయి. దీని ద్వారా 10 మెడికల్ కాలేజీలు సిద్ధమై, మొత్తం 1750 మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి. ఈ విధానం వల్ల కేంద్ర కోటా ద్వారా అదనంగా 220 మెడికల్ సీట్లు పెరుగుతాయి. ఈ సీట్లు పేద వర్గాలకు, దళిత, ఎస్టీ వర్గాల విద్యార్థులకు డాక్టర్లు అయ్యే గొప్ప అవకాశాన్ని ఇస్తాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పేద వర్గాలకు అన్యాయం జరుగుతుందని అబద్ధాలు చెబుతున్నారు ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ . పీపీపీ విధానంలో ఫీజులు, రిజర్వేషన్ల నియంత్రణ పూర్తిగా ప్రభుత్వ చేతుల్లోనే ఉంటుంది. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ సంస్థలు వ్యవహరిస్తే చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికే ఉంటుందని తెలిపారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలల ఏర్పాటుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అంతా మోసపూరితమైనదని రాష్ట్ర ప్రజలు వాస్తవాన్ని గమనించాలన్నారు.

దళితులు, వెనుకబడిన వర్గాల బిడ్డలు డాక్టర్లు అవ్వడం మీకు ఇష్టం లేదా? మీ మనసులో ఏముంది? మీరు కార్చేది కేవలం ముసలి కన్నీరు మాత్రమే అంటూ జగన్పై విరుచుకుపడ్డారు. చంద్రబాబు నాయుడు గారు పీపీపీ విధానం అనే 'మేక'ను (పేదలకు మేలు చేసే విధానం) ముందుకు నడిపిస్తుంటే, అది గిట్టని జగన్మోహన్ రెడ్డి అది మేక కాదు 'కుక్క' (నష్టం చేసే విధానం) అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి చేసే ప్రయత్నం మాత్రమే అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలను గందరగోళంలో పడేయడానికి, చంద్రబాబు గారికి మంచి పేరు రాకుండా చేయడానికే ఈ ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పీపీపీ ద్వారా వైద్య కళాశాలలు పొందిన ప్రైవేట్ సంస్థలు తమ కళాశాలలు, అనుబంధ ఆసుపత్రులకు తప్పనిసరిగా 'ప్రభుత్వ కళాశాల', 'ప్రభుత్వ ఆసుపత్రి' అనే పేర్లను మాత్రమే పెట్టాలన్నారు.

ఆసుపత్రి పేరు కూడా ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి అని ఉంటుంది. నిర్ణయాధికారం, నియంత్రణ మొత్తం ప్రభుత్వం దగ్గరే ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ పీపీపీ విధానం చైనా, మన దేశంలో కర్ణాటక, ఉత్తరప్రదేశ్ వంటి ప్రాంతాల్లో విజయవంతమైందని ఉదహరిస్తూ చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న ఈ నిర్ణయం సర్వదా ఆమోదయోగ్యం అని, ప్రజలు జగన్మోహన్ రెడ్డి గారి మాయమాటలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రైతులు దేశానికి వెన్నుముక

- ఎన్డీయే ప్రభుత్వంలో రైతులకు అత్యధిక ప్రాధాన్యత
- రాష్టానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది
- కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హెూం మంత్రి
- యస్ రాయవరం మండలంలో హెూం మంత్రి అనిత పర్యటన



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో :- రైతన్న మీకోసం-రైతు వారోత్సవాలలో భాగంగా హెూం మంత్రి వంగలపూడి అనిత బుధవారం యస్ రాయవరం మండలంలోని గుడివాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖీ సమావేశంలో పాల్గొని వారి సమస్యలు, అవసరాలు, సాగు పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించే దిశగా అధికారులతో మంత్రి అనిత చర్చించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ను పరిశీలించి వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, అధికారులు హెూం మంత్రిని ఘనంగా సన్మానించారు. హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముకని పేర్కొన్నారు. రైతులకు నేను ఉన్నాను అనే భరోసా ఇవ్వాలి అని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్టానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాబోయే ఏడాదిలో కనీసం 50 శాతం సేంద్రీయ వ్యవసాయం అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తమలపాకుల రైతులకు అధికంగా నష్టపరిహారం అందజేశామని గుర్తు చేశారు. తరువాత బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా మహిళా సహకార సంఘ సభ్యులకు రూ. 2,54,000 చెక్కును హెూం మంత్రి అనిత అందజేశారు.

# అమరావతిపై జగన్ కక్ష సాధింపు

- వైసీపీ చేస్తోన్న దాడి 175 నియోజక వర్గాల అభివృద్ధిపై దాడే
- సాక్షి విషపు కథనాలు
- సగం సగం జ్ఞానంతో వైసీపీ నేతలు
- మాజీ మంత్రి దేవినేని ఉమా మీడియా సమావేశం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతిపై వైసీపీ, దాని అనుబంధ పత్రిక సాక్షి రాస్తున్న విషపు కథనాలు యువత భవిత.. రాష్ట్ర ప్రగతిపై దాడి చేయడమేనని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. సగం సగం జ్ఞానంతో వైసీపీ నాయకులు ప్రజా రాజధాని గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అమరావతిపై జగన్ మాట్లాడే ముందు 3000 మంది రైతులు 1631 రోజుల ఉద్యమం గుర్తుపెట్టుకోవాలన్నారు. "జగన్ అధికారంలో ఉన్నప్పుడు 272 మంది అమరావతి రైతులు గుండె లాగి మరణించారు. సుమారు 400 కేసులు పెట్టారు. రైతులను తీవ్రంగా విమర్శించారు. పోలీసుల బూటు కాళ్లతో తన్నించారు. రైతులు నిరాహార దీక్ష చేస్తుంటే.. వారు కనిపించకూడదని పరదాలు చాటునా దొంగతనంగా అసెంబ్లీకి వెళ్లారు. ఇప్పటికీ అమరావతిపై అదే కక్ష సాధిస్తున్నావు. అక్కడ అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతున్నారు." రైతులు భూములు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో కేంద్ర మంత్రి నిర్మల సీతా రామన్ చేతుల మీదుగా 15 బ్యాంక్ కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తే.. ఆమెపై విమర్శలు చేస్తున్నారన్నారు. అమరావతిపై తప్పుడు వార్తలు రాస్తే.. చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ధ్వజమెత్తారు.

**రైతుల త్యాగాల పునాదిపై అమరావతి వెలిసింది :** అమరావతిలో రైతు సమస్యలను పరిష్కరించడానికి మంత్రి నారాయణ, ఎంపీ పెమ్మసాని, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ లతో త్రిసభ్య కమిటీ వేశామన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు జగన్ అడ్డుపడాలని చూస్తే.. రైతులను ఒప్పించి శర వేగంగా పనులు మొదలు పెట్టామన్నారు. ప్రతీ 15 రోజులకు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గుర్తు చేశారు. అమరావతిలో 16 వేల మంది కార్మికులు రాత్రి పగలు అని తేడా లేకుండా శ్రమిస్తున్నారన్నారు. వచ్చే ఏడాది మార్చి 26 నాటికి ఎన్జీఓ, ఎమ్మెల్యేల క్వాటర్స్, అధికారుల భవన నిర్మాణాలు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం చేస్తుంటే దానిపై జగన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ తనపై పెట్టిన అక్రమ కేసులు గురించి మాట్లాడారు. రైతుల భూముల త్యాగాల పునాదులపై అమరావతి వెలిచిందని.. దానిని ఆపడం ఎవరితరం కాదని వ్యాఖ్యానించారు.

**ఆనాడు చంద్రబాబు నాయుడు కాళ్లకు కంప్యూటర్ కట్టి హేళన చేశారు :** అమరావతిలో మిగుల భూములను అమ్మగా వచ్చిన డబ్బులతోనే అప్పులు చెల్లిస్తామన్నారు. మిగిలిన సంపద అన్ని జిల్లాలకు విస్తరిస్తామని చెప్పారు. చంద్రబాబు నాయుడు దార్శనిక దృష్టితో ఆనాడు సైబరాబాద్ లో భూములు ఇస్తే.. వైఎస్, ఇతర నాయకులు అనేక ఆరోపణలు చేశారు. నేడు ఆ భూముల ధరలు రూ.150 కోట్లు పలుకుతున్నాయి. లక్షల సంఖ్యలో యువత ఉపాధి పొందుతున్నారు. వేల కోట్లలో కేంద్ర, రాష్ట్రాలకు ఆదాయం వస్తోంది. దేశ విదేశాల్లో తెలుగు యువత ఉద్యోగాలు పొందుతున్నారు." భవిష్యత్ లో అమరావతిలో కూడా ఇలానే భూముల రెట్లు పెరిగి ఉద్యోగ కల్పనకు గనిగా అమరావతి మారుతుందన్నారు.

ఎయిమ్స్ కు నీళ్లు ఇవ్వని జగన్.. మెడికల్ కాలేజీలు గురించి మాట్లాడం విడ్డూరం శాసనసభకు వచ్చి మాట్లాడని దౌర్భాగ్య స్థితిలో జగన్ ఇవాళ ఉన్నాడని విమర్శించారు. ఒక ఎమ్మెల్యేగా ఈ 17 నెలల్లో ఒక పింఛన్ ఇంటికి వెళ్లి ఇచ్చావా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి 18 నెలలోనే రూ.53వేల కోట్లపైగా పింఛన్లు పంపిణీ చేశామన్నారు. ఏ అర్హతతో 2029 ఎన్నికల్లో ఓటు హక్కు అడుగుతావని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డిపై సుమారు రూ.40వేల కోట్ల కుంభకోణాలకు సంబంధించి సీబీఐ, ఈడీ కేసులున్నాయని ఆరోపించారు. పులివెందులకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. జగన్ ఐదేళ్లు పరిపాలించి 10 లక్షల కోట్లు అప్పు చూపించాడని విమర్శించారు. ఎయిమ్స్ కు మంచి నీళ్లు ఇవ్వని జగన్.. మెడికల్ కాలేజీలు గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీలు కోసం కోటి సంతకాలు సేకరించిన వైసీపీ.. మీడియాకు ఇవ్వకుండా ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. ఒక్కొక్క మెడికల్ కాలేజీల్లో రూ.50 కోట్లు కుంభకోణాలకు వైసీపీ నాయకులు పాల్పడ్డారని ఆరోపించారు. రాష్టానికి రూ.25లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని.. 20 లక్షల ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ కృషి పట్టుదలతో నేడు రాష్టానికి పరిశ్రమలు క్యూ కడుతుంటే.అవి జగన్ తీసుకొచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# డ్రోన్ల ద్వారా అసుపత్రులకు మందుల బట్వాడా

### పాడేరు కేంద్రంగా నడిపేలా సమాలోచనలు

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం మేరకు వైద్య సేవల్లో డ్రోన్లు వినియోగించేందుకు సదరు సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రయోగాత్మకంగా గిరిజన ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా డ్రోన్ల ద్వారా నిర్దేశించిన ప్రాథమిక, సామాజిక, ఏరియా ఆరోగ్య కేంద్రాలకు మందులు, బ్లడ్ యూనిట్లు పంపించాలని అధికారులు యోచిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్ లో డ్రోన్ల ద్వారా మందులు, బ్లడ్ యూనిట్లు పంపుతున్న సంస్థ 'ప్రూఫ్ అఫ్ కాన్సెప్ట్' కింద ఉచితంగా 9 నెలలపాటు రాష్ట్రంలో సేవలందించేందుకు ముందుకొచ్చిందని అధికారులు తెలిపారు. ఉన్నతస్థాయిలో ఇందుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. అత్యవసర సమయాల్లో డ్రోన్ల సేవలు ఎంతగానో ఉపయోగపడతాయి. తక్కువ వ్యవధిలో బాధితుల నుంచి సేకరించిన నమూనాలను పాడేరుకు తెప్పించేందుకు సులువవుతుంది. ప్రస్తుతం



పాడేరు నుంచి దూర ప్రాంతాల్లోని అసుపత్రులకు వాహనాల ద్వారా లేదా సిబ్బంది ద్వారా మందులను పంపుతున్నారు.60 నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న అసుపత్రులకూ పాడేరు (హబ్) కేంద్రంగా మూడు నుంచి నాలుగు డ్రోన్లను వినియోగించే అవకాశం ఉంది. సుమారు 60 నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ ఆరోగ్య కేంద్రాలకు పాడేరు నుంచి మందులు, బ్లడ్ యూనిట్లు పంపించాలన్నది అధికారుల ఆలోచన. ఒక్కో డ్రోన్లో రెండు కిలోల మందులు, బ్లడ్ యూనిట్లు పంపించేందుకు అవకాశం ఉంది. వ్యాక్సిన్లు పంపించేందుకు అవసరమైన చల్లదనం సౌకర్యం కూడా డ్రోన్లలో ఉంది. పాడేరు నుంచి నిర్దేశించిన ఆసుపత్రికి డ్రోన్ వెళ్లడం, వెనక్కు రావడం జరుగుతుంది. మందులను బట్వాడా చేసిన అనంతరం సదరు ఆసుపత్రి నుంచి రక్త, మల, మూత్ర నమూనాలను తీసుకొని డ్రోన్ తిరిగి పాడేరుకు వస్తుంది. అనుమతులు లభిస్తే విశాఖ కేజీహెచ్ నుంచి పాడేరుకు మందులు తీసుకురావడానికి డ్రోన్లను వినియోగించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో జ్వరాలు ప్రబలకుండా దోమల సంహారానికి డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఉద్యోగులు వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి, క్రిమిసంహారక మందును డ్రోన్ల ద్వారా చల్లుతున్నారు. విజయవాడలో బుడమేరు వరదల్లో డ్రోన్ల ద్వారా క్రిమిసంహారక మందులను డ్రోన్ల ద్వారా చల్లించారు.


AU SMALL FINANCE BANK (A SCHEDULED COMMERCIAL BANK)

## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 21660000718542 & 22660000991784, కటిపాముల మణి, కటిపాముల అప్పారావు | 13-Nov-24 Rs. 11,44,381/- 14-అక్టోబర్-24 నాటికి పదకొండు లక్షల నలభై నాలుగు వేల మూడు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే | 28-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 320 చదరపు గజాల విస్తీర్ణంలో Rcc ఇల్లుతో పాటు 1290 చ.అ. బేరింగ్ డోర్ నం:2-18/1 & అసెస్మెంట్ నెం.245, మామిడివాడ గ్రామం, మామిడివ లిమిట్లా గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడివాడ గ్రామంలోని సర్వే నెం.200/1 ద్వారా కవర్ చేయబడింది. ఎలమంచిల్లి Sro, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, విశాఖపట్నం జిల్లా మరియు సరిహద్దు:-తూర్పు: భూమి మట్ట సన్యాసికి చెందినది, పశ్చిమం: చర్చి, ఉత్తరం: రహదారి ఎలమంచిల్లి నుండి గాజువాక వరకు, దక్షిణం: భూమి మట్ట కన్నయ్యకు చెందినది | | |
| (Loan A/C No.) 23630000036262, పెనుగొండ సత్య జన్నాథం, పనుబండ రాజరాజేశ్వరి | 28-Nov-24 Rs. 10,51,323/- 13-నవంబర్-24 నాటికి పది లక్షల యాభై ఒక్క వేల మూడు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే | 28-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** మొత్తం విస్తీర్ణం 215.22 చదరపు గజాలు లేదా 184. 784 చదరపు మీటర్లు మరియు ఆర్‌సిసి ఒక పునాదితో నిర్మించబడిన ఇల్లు గ్రౌండ్ ఫ్లోర్ 8505 అడుగులు. అంతస్తు 850 అడుగులు, బేరింగ్ అసిస్టెంట్ నెం. 481, డోర్ నెం. 5-481, సర్వే నెం. 8/1 చల్లమల్ల గ్రామం గణపతి పంచాయతీ ముందగపాక మండలం అంకపల్లి రిజిస్టర్ జిల్లా అంకపాలి Sro వద్ద ఉంది మొత్తం విస్తీర్ణం 215.22 చదరపు గజాలు లేదా 180.784 చదరపు మీటర్లు, తూర్పు: చంద్రారం సూర్యనారాయణ ఇల్లు, పశ్చిమం: చిన రామారావు నివాసి యల్లపు ధర నాయుడు ఇల్లు, మరియు అడారి నూక అప్పారావు స్థలం, ఉత్తరం: మాకా అప్పారావు స్థలం, దక్షిణం: ఆర్ అండ్ బి రోడ్ | | |
| (Loan A/C No.) 23660001582625, మెరుగు కనులు, మెరుగు జగదీష్ | 27-Aug-24 Rs. 8,31,595/- 19-ఆగస్టు-24 నాటికి ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఐదు వందల తొంబై ఐదు రూపాయలు మాత్రమే | 28-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆస్తి 97.022 చ.కి. గజాలు లేదా 81.121 చదరపు మీటర్లు సర్వే నెం. 128-5లో హౌస్ బేరింగ్ డోర్ నెం. 8-118 మరియు అసెస్మెంట్ నంబర్ 2481తో కలిపి కడపలెం గ్రామం పూడిమడక గ్రామ పంచాయతీలో ఉంది. పూడిమడక శివారు అచ్యుతాపురం మండలం ఎలమన మిరప సబ్ రిజిస్ట్రీ అనకాపల్లి జిల్లా. తూర్పు: అమ్మవారి పెద్దాయిల్లు, పశ్చిమం: మెరుగు రాజు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: భూమి అమ్మవారికి చెందినది | | |
| (Loan A/C No.) 23630000058350, మదుతురు అప్పారావు, మదుతురు లక్ష్మీ | 08-Jul-25 Rs. 4,69,936/- 08-జూలై-2025 నాటికి నాలుగు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 28-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 52.88 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు లేదా 44.214 చ.మీ. చదరపు అడుగుల 250 సర్వే నెం. 284 ద్వారా కవర్ చేయబడింది, ఇది ఎల్లమచిలి సబ్ రిజిస్ట్రీ అనకాపల్లి జిల్లాలోని మదుటూరు గ్రామ పంచాయతీ అచ్యుతాపురం మండలం మదుటూరు గ్రామంలో ఉంది. తూర్పు: తాతా రావు ఇల్లు, వెస్ట్: Cc రోడ్, ఉత్తరం: సరిపల్లి అప్పారావు ఇల్లు, దక్షిణం: గాదెల రాజు ఇల్లు | | |
| (Loan A/C No.) 23660001189255, కనిశెట్టి వెంకటేశ్వర్లు, కనిశెట్టి దేవి | 03-Feb-25 Rs. 15,21,359/- 16-జనవరి-2025 నాటికి పదిహేను లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 28-Nov-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** మొత్తం విస్తీర్ణం 61-62 చదరపు గజాలు లేదా 51-76 చదరపు మీటర్లు మరియు పునాదులతో నిర్మించిన ఇల్లు 300 చదరపు అడుగుల బేరింగ్ అసెస్మెంట్ నెం.1087001840, డోర్ నెం.14-28-14, కన్వర్డ్ బై టౌన్ S.No.258, ఓల్డ్ ఫోర్ట్ వర్డ్, బ్లాక్ నెం.4, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా లిమిట్స్, అనకాపల్లి జోన్, అనకాపల్లి రెవెన్యూ డివిజన్, అనకాపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, అనకాపల్లి సరోవరం, అనకాపల్లి జిల్లా మరియు సరిహద్దులు: - కొలతలు: - తూర్పు: -25.6 అడుగులు లేదా 7.77 మీటర్లు. పశ్చిమం: - 18.9 అడుగులు లేదా 5-71 మీటర్లు. ఉత్తరం:- 25.6 అడుగులు లేదా 7-77 మీటర్లు దక్షిణం:- 18.9 అడుగులు లేదా 5-71 మీటర్లు. చివరగా మొత్తం విస్తీర్ణం 61-62 చదరపు గజాలు లేదా 51-76 చదరపు మీటర్లు మరియు ఆర్.సి.సి. స్తంభంతో నిర్మించిన ఇల్లు 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది మరియు వాటి అన్ని హక్కులూ ఉన్నాయి. తూర్పు: ఈ ప్రాపర్టీ యొక్క ఉమ్మడి గోడ మరియు కాంద్రేగుల మహాలక్ష్మి నాయుడు., పశ్చిమం: సాధారణ రాస్తా, ఉత్తరం: ఉమ్మడి బహిరంగ స్థలం, దక్షిణం: ఇల్లు కొణతల వెంకటరావుకు చెందినది. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 03/12/2025
స్థలం : విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్




# ఎల్ ఐసికి ఆర్థికశాఖ సలహా ఇవ్వదు

**- అదానీ గ్రూప్ పెట్టుబడుల్లో మా ప్రమేయం లేదు - కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**



న్యూఢిల్లీ : అదానీ గ్రూప్?లో భారత జీవిత బీమా సంస్థ (ఎల్?ఐసీ) భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టడంపై వస్తున్న విమర్శలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని బీమా సంస్థ అయినప్పటికీ, పెట్టుబడుల విషయంలో ఎల్?ఐసీకి ఆర్థిక మంత్రిత్వశాఖ ఎలాంటి సలహాలు, ఆదేశాలు జారీ చేయదని లోక్?సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అదానీ గ్రూప్?లో ఎల్?ఐసీ పెట్టిన పెట్టుబడులు కేవలం ఎస్?ఓపీ (స్టాండర్డ్? ఆపరేటింగ్? ప్రొసీజర్?) ప్రకారం జరిగాయని ఆమె పేర్కొన్నారు.“ఎల్?ఐసీ ప్రధానంగా కంపెనీల ఫండమెంటల్స్?, భవిష్యత్? వృద్ధి అంచనాలు, రిస్క్, విశ్వసనీయత ఆధారంగా పెట్టుబడి నిర్ణయాలు తీసుకుంటుంది. అలాగే ఎస్?పీఓ ప్రకారం, అదానీ గ్రూప్?నకు చెందిన ఓ అరడజను లిస్టెడ్ కంపెనీల్లో రూ.38,658.85 కోట్ల (బుక్? వాల్యూ) విలువైన షేర్లను కొనుగోలు చేసింది. అలాగే డెట్ సాధనాల్లో రూ.9,625.77 కోట్ల పెట్టుబడి పెట్టింది” అని నిర్మలా సీతారామన్ తెలిపారు. వాస్తవానికి ఎల్?ఐసీ పెట్టుబడి నిర్ణయాలు 1938 బీమా చట్టంలోని నిబంధనలు, భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ (%×=ణూ×%), ఆర్?బీఐ, సెబీ నిబంధనలకు అనుగుణంగా ఉంటాయని ఆమె? స్పష్టం చేశారు.

**బలవంతంగా పెట్టుబడులు పెట్టించారు!**

ఈ ఏడాది అక్టోబర్?లో ది వాషింగ్టన్ పోస్టు ఓ నివేదికను ప్రచురించింది. అందులో భారత ఆర్థిక శాఖపై తీవ్ర ఆరోపణలు చేసింది. “పోర్టు నుంచి ఎనర్జీ వరకు అదానీ గ్రూప్ సంస్థలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, వాటిపై యూఎస్?లో స్క్రూటినీ జరుగుతున్నప్పుడు, భారత ఆర్థిక శాఖ అధికారులు ఎల్?ఐసీపై ఒత్తడి తెచ్చి, అదానీ గ్రూప్? సంస్థల్లో పెట్టుబడులు పెట్టించారు” అని ఆరోపించింది. ఇందుకు సాక్ష్యంగా 2025 మే నెలలో ఎల్ఐసీ నేరుగా అదానీ పోర్ట్స్? అండ్ సెజ్?లో 570 మిలియన్? యూఎస్ డాలర్లు (సుమారు రూ.5వేల కోట్లు) పెట్టుబడి పెట్టిందని పేర్కొంది. దీనిపై స్పందించిన నిర్మలా సీతారామన్?, “బోర్డు ఆమోదించిన విధానాల ప్రకారమే అదానీ గ్రూప్?కు చెందిన అదానీ పోర్ట్స్? స్పెషల్? ఎకనామిక్ జోన్?లో ఎల్?ఐసీ రూ.5000 కోట్లు పెట్టుబడి పెట్టింది” అని పేర్కొన్నారు.

**టాప్?-500 కంపెనీల్లో ఎల్?ఐసీ పెట్టుబడులు**

“ఎన్?ఎస్?ఈ, బీఎస్?ఈల్లోని టాప్?-500 కంపెనీల్లో ఎల్?ఐసీ పెట్టుబడులు పెట్టింది. 2025 సెప్టెంబర్? 30 నాటికి నిఫ్టీ-50 కంపెనీల్లో ఎల్?ఐసీ పెట్టిన పెట్టుబడుల విలువ (బుక్ వాల్యూ) రూ.4,30,776.97 కోట్లు. ఇది దాని మొత్తం ఈక్విటీ పెట్టుబడుల్లో 45.85 శాతం. వాస్తవానికి ఈ ఎల్?ఐసీ పెట్టుబడులకు సంబంధించిన నిర్ణయాలను కన్?కరెంట్ ఆడిటర్లు, చట్టబద్ధమైన ఆడిటర్లు, సిస్టమ్ ఆడిటర్లు, ఐఎఫ్?సీ ఆడిటర్లు, ఇంటర్నల్ విజిలెన్స్? టీమ్? నిర్ణయిస్తాయి. పైగా ఐఆర్?డీఏఐ కూడా వీటిపై కాలానుగుణంగా తనిఖీలు చేస్తుంటుంది. ఈ విషయంలో ప్రభుత్వ ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండదు” అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్?సభకు తెలిపారు.

“ఎల్?ఐసీకి - రిలయన్స్ ఇండస్ట్రీస్?లో అత్యధికంగా రూ.40,901.38 కోట్లు ఈక్విటీ పెట్టుబడులు ఉన్నాయి. ఆ తరువాత ఇన్ఫోసిస్?లో రూ.38,846.33 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్?లో రూ.31,926.89 కోట్లు, హెచ్?డీఎఫ్?సీ బ్యాంకులో రూ.31,664.69 కోట్లు, హిందూస్థాన్ యూనిలివర్?లో రూ.30,133.49 కోట్ల మేర పెట్టుబడులు ఉన్నాయి.

**ఏ కంపెనీలో ఎంతంటే?**

ఇక అదానీ గ్రూప్ సంస్థల విషయానికి వస్తే, ‘అదానీ టోటల్? గ్యాస్? లిమిటెడ్’?లో ఎల్?ఐసీ రూ.8,646.82 కోట్లు పెట్టుబడులు పెట్టింది. అంటే ఎల్?ఐసీ పెట్టుబడులు పెట్టిన పెద్ద కంపెనీల లిస్టులో ఇది 25వ స్థానంలో ఉంది. ఇక అదానీ ఎంటర్?ప్రైజెస్?లో రూ.8,470.60 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. అంటే ఇది 27వ స్థానంలో ఉంది. అంబుజా సిమెంట్?లో రూ.5,787.73 కోట్లు (40వ స్థానం), %ూూాజ్ణు%లో రూ.5,681.10 కోట్లు (43వ స్థానం)లో ఉన్నాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్? లిమిటెడ్?లో రూ.3,729.68 కోట్లు (65వ స్థానం), అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్?లో రూ.3,486.10 కోట్లు (71వ స్థానం), ఏసీసీలో రూ.2,856.82 కోట్లు (81వ స్థానం)లో ఉన్నాయి” అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.“సెబీ మార్గదర్శకాల ప్రకారం, ఒక శాతం లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో పెట్టిన పెట్టుబడుల గురించి, వాటాదారుల పేర్ల గురించి వెల్లడించాలి. దీని ప్రకారం ఎల్?ఐసీ 1 శాతం కంటే ఎక్కువ ఈక్విటీ పెట్టుబడులు కలిగి ఉన్న కంపెనీల సమాచారాన్ని పబ్లిక్ డొమైన్?లో ఉంచింది” అని ఆర్థిక మంత్రి తెలిపారు.

**బిగ్ ఫిష్?**

ఎల్ఐసీ ఒక సాధారణ సంస్థ కాదు. దీనికి రూ.41 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయి. ఇది భారతదేశంలోనే అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారు. ఇది దాదాపు ప్రతి ప్రధాన రంగంలో పెట్టుబడులు పెట్టింది. ఈ సంస్థ గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంస్థల్లో పెట్టిన పెట్టుబడులు 2 శాతం కంటే తక్కువే కావడం గమనార్హం.

# బెంగాల్‌లో ఎస్ఐఆర్..చేసి తీరుతాం

**అర్హత ఉన్న ఓటర్లను చేర్పించండి**

**అనర్హులను జాబితాలో తొలగించేలా చూడండి**

**.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని ఎంపీల ప్రధాని హితబోధ**

**పశ్చిమ బెంగాల్ ఎంపీలతో మోడీ ప్రత్యేక సమావేశం**



న్యూఢిల్లీ : పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

**‘సర్’ నిర్వహణకు ఈసీ కారణాలు సాకులే** ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ ‘భాజపా కమిషన్’గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. “మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్‌లో రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా. గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది” అని భాజపాపై ధ్వజమెత్తారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు.



# బహుజనులకు బహిరంగ ద్రోహం

**ఇది మోడీ ప్రభుత్వం నిర్వాకం - పార్లమెంట్లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన - చర్యలు తీసుకున్నారని రాహుల్ గాంధీ విమర్శలు**

న్యూఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలోని బహుజనులను బహిరంగంగానే ద్రోహం చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక నిర్దిష్ట ఫ్రేమ్వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్లో చర్చ, ప్రజల అభిప్రాయం లేకుండానే కులగణన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని విమర్శించారు. “జనగణనపై పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్న అడిగితే వారి ఇచ్చిన సమాధానం షాకింగ్గా ఉంది. దీనిపై ఒక నిర్దిష్ట ఫ్రేమ్వర్క్, ఒక నిర్దిష్ట కాలపరిమితి ప్రణాళిక, ఒక పార్లమెంట్లో చర్చ, ప్రజల అభిప్రాయం సేకరించలేదు. కనీసం కులగణనను విజయవంతంగా నిర్వహించిన రాష్ట్రాల నుంచి వివరాలు అడిగి తెలుసుకుందామన్న ఆలోచన లేదు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశంలోని బహుజనులకు బహిరంగంగానే ద్రోహం చేస్తున్నారు.” అని రాహుల్ గాంధీ అన్నారు.

అంతకుముందు జనగణన వివరాలు, కాల వ్యవధి, ప్రశావళి సహా నిబంధనలు చెప్పాలంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్సభలో కేంద్రాన్ని ప్రశ్నించారు. ముసాయిదా ప్రశ్నలు ప్రచురించి వీటిపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి సలహాలు అడిగే ప్రతిపాదన ప్రభుత్వానికి ఉందా అని అడిగారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన కులగణన సర్వేల నుంచి సూచనలు తీసుకుంటారా అని చెప్పాలని కోరారు.

**రెండు దశల్లో జనగణన : కేంద్రం**

ఈ క్రమంలోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నలపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం, దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. 2026 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన జరుగుతుందని లోక్సభకు తెలిపింది. రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇచ్చారు. జనగణన తొలిదశలో హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సెస్, రెండోదశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సెస్ ప్రక్రియ జరుగుతుందని నిత్యానంద్ రాయ్ చెప్పారు. జనాభా లెక్కలను 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో సేకరిస్తారని వెల్లడించారు. అయితే లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పబడే ప్రాంతాల్లో మాత్రం జనగణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 మధ్య జరుగుతుందని నిత్యానంద్ తెలిపారు.

రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్ స్పష్టం చేశారు. ఇప్పుడు చేపట్టబోయే జనాభా లెక్కలను మొబైల్ యాప్ల ద్వారా డిజిటల్ రూపంలో సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు నిత్యానంద్ రాయ్ చెప్పారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా 30కి పైగా ప్రశ్నలతో జన గణన ప్రశ్నల పత్రాన్ని రూపొందించినట్లు వివరించారు. మన దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని గుర్తు చేశారు.

# ఆరావళి కొండలపై కేంద్రం చర్యలు- డెత్ వారెంట్ ఇచ్చినట్లే

**పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా ఉన్నాయి - - కేంద్ర ప్రభుత్వంపై సోనియా గాంధీ తీవ్ర విమర్శలు**

న్యూఢిల్లీ : ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ మండిపడ్డారు. ఇది డెత్ వారెంటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని ఆరోపించారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ పర్యావరణంపై హిందీలో రాసిన ఓ వ్యాసంలో ఈ మేరకు పేర్కొన్నారు.“గుజరాత్ నుంచి రాజస్థాన్ మీదుగా హరియాణా వరకు విస్తరించిన ఆరావళి శ్రేణి భారత భౌగోళిక స్వరూపం, చరిత్రలో కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే అక్రమ మైనింగ్తో నాశనం అవుతున్న ఈ కొండలకు మోదీ ప్రభుత్వం దాదాపు డెత్ వారెంట్ ఇచ్చింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్కు అనుమతించింది. ఇది ఆరావళి శ్రేణిలోని 90 శాతం భాగాన్ని నాశనం చేయడానికి మాఫియాకు బహిరంగంగా ఆహ్వానించినట్లే. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై కొనసాగుతున్న నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇది వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. వెంటనే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలి” -సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

**చట్టాలను బలహీనరిచే కేంద్రం**

ఆరావళి పర్వతాలు థార్ ఎడారి విస్తరణను అరికట్టాయని సోనియా గాంధీ వ్యాసంలో వివరించారు. ‘రాజస్థాన్లోని చిత్తోర్గఢ్, రణథంబోర్ వంటి కోటలకు రక్షణగా నిలిచాయి. ఉత్తర-పశ్చిమ భారతీయ సమాజాల ఆధ్యాత్మిక పునాదిగా ఉన్నాయి. అక్రమ మైనింగ్ ద్వారా ఇప్పటికే నాశనమైన ఈ కొండలపై మోదీ ప్రభుత్వం ఇప్పుడు డెత్ వారెంట్పై సంతకం చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆరావళి చివరి భాగంలో ఉన్న దిల్లీ మరోసారి గాలి కాలుష్యాన్ని ఎదుర్కొంటుంది. దుమ్ము, పొగ, కాలుష్య కణాలు కోట్లాది మంది ప్రజలను నెమ్మదిగా చంపుతున్నాయి. పది నగరాల్లో సంవత్సరానికి 34,000 మరణాలు జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. అధికారంలోకి వచ్చినప్పడి నుంచి మోదీ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రకృతి వనరులను దోపిడీ అయ్యేలా మార్పులు చేయడం, చట్టాలను బలహీనపరచడం ఇవి ప్రభుత్వ ధోరణిగా మారాయి. పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలు అమలు చేసే సంస్థ కాదు. వాటిని బలహీనపరిచే కేంద్రంగా మారింది’ అని సోనియా గాంధీ ఆరోపించారు.

నవంబర్ 20న, మాజీ సీజేఐ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం, పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇచ్చిన ఆరావళి పరిధిని మార్పును ఆమోదించింది. ఆరావళి పర్వతాల్లో మైనింగ్ కోసం చేసిన సిఫారుసులను కూడా ఆమోదించింది. సుస్థిర మైనింగ్ కోసం నిర్వహణ ప్లాన్ను సిద్ధం చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ ప్రణాళిక పూర్తయ్యే వరకు కొత్త మైనింగ్ లీజులు మంజూరు చేయకూడదని పేర్కొంది. మైనింగ్కు అనుమతించేవి, పర్యావరణపరంగా సున్నితమైన, సంరక్షణకు కీలకమైన ప్రాంతాలు గుర్తించాలని, అలాగే మైనింగ్ అనంతరం పునరుద్ధరణ, పునరావస చర్యలను చేర్చాలని తెలిపింది.

ప్రపంచంలోనే పురాతనమైన పర్వతశ్రేణుల్లో ఆరావళి ఒకటి. వాటిలో మితిమీరిన మానవ కార్యకలాపాలు, వనరుల దోపిడీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానివల్ల పలు రాష్ట్రాలతో పాటు రాజధాని దిల్లీ ప్రాంతం సైతం భవిష్యత్తులో తీవ్ర వాతావరణ దుష్పరిణామాలతో ప్రమాదం పొంచి ఉందని ఎప్పటినుంచో ఆందోళనలు వినిపిస్తున్నాయి.



# భారత్‌ను ముక్కలుగా చేసేస్తాం

**అంత వరకూ బంగ్లాదేశ్ ప్రశాంతంగా ఉండదు**

**భారత్ పై బంగ్లాదేశ్ మాజీ ఆర్మీ జనరల్ అబ్దుల్లా అమ్మానా అజ్మీ విష వ్యాఖ్యలు**



ఢాకా : భారత్పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు బంగ్లాదేశ్ మాజీ ఆర్మీ జనరల్ అబ్దుల్లా అమ్మానా అజ్మీ. భారత్ను ముక్కలుముక్కలుగా చేసేంత వరకూ బంగ్లాదేశ్ ప్రశాంతంగా ఉండదన్నారు. వర్చువల్గా జరిగిన ఓ చర్చ కార్యక్రమంలో మాట్లాడిన అతడు, ఈ మేరకు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కాగా, ఇతడు జమాత్ ఇ ఇస్లామీ మాజీ చీఫ్ గులామ్ అజామ్ కుమారుడు. 1971 బంగ్లాదేశ్ విముక్త పోరాటంలో హిందువుల ఊచకోతకు ఇతడిని కారకుడిగా తేల్చారు. అయితే, అజ్మీ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. అతడు తరచూ భారత్కు వ్యతిరేకంగా మత విద్వేషాలను రెచ్చగొడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటాడు. భారత్-బంగ్లాదేశ్ మధ్య మాజీ ప్రధాని షేక హసీనా అప్పగింతపై ప్రతిష్టంభన నెలకొన్న సమయంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్..

**నలుగురు మావోయిస్టులు మృతి**

బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య తీవ్ర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికార వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం సంఘటన జరిగిన ప్రాంతంలో భద్రతా బలగాలు విస్తృతంగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

బీజాపూర్ జిల్లాలోని దట్టమైన అడవీ ప్రాంతంలో.. మావోయి స్టుల కదలికలపై ముందస్తు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు.. బుధవారం ఉదయం ప్రత్యేక తనిఖీ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. అడవుల్లో అకస్మాత్తుగా మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారని, ప్రతిగా భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎదురుకాల్పులు గంటలపాటు కొనసాగినట్లు సమాచారం. ఎన్‌కౌంటర్ అనంతరం సంఘటనా స్థలంలో నాలుగు మృతదేహాలు లభ్యమయ్యాయని, అవన్నీ మావోయిస్టులవేనని అధికారులు తెలిపారు. మృతుల వద్ద నుంచి ఆటోమేటిక్ తుపాకులు, పలు పేలుడు పదార్థాలు, స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ప్రాంతాన్ని పూర్తిగా దిగ్బంధించారు. అటవీ ప్రాంతమంతా భద్రతా బలగాలు విస్తృతంగా కూంబింగ్ చేపడుతున్నాయి. మృతిచెందిన మావోయిస్టులకు సంబంధించిన వివరాలు ఇంకా పూర్తిగా నిర్ధారించాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

# నేటి నుంచి పుతిన్ భారత్ పర్యటన

**రెండ్రోజుల పాటు పర్యటించనున్న రష్యా అధినేత - - చుట్టూ కమాండోస్?-స్నైపర్స్, ఏఐ నిఘా**

**పుతిన్ కోసం 5 అంచెల భద్రతా వలయం రెడీ- భారత్‌కు చేరుకున్న రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ టీమ్-**

**రంగంలోకి నాలుగు డజన్లకుపైగా రష్యన్ కమాండోలు- డ్రోన్లు, కెమెరాలతో నిత్యం పర్యవేక్షణ**



న్యూఢిల్లీ : అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన ప్రపంచ దేశాల అధినేతల్లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకరు. ఆయన రెండు రోజుల (డిసెంబరు 4, 5) పర్యటన కోసం భారత్‌కు వస్తున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల అంశం హాట్ టాపిక్‌గా మారింది. గురువారం దిల్లీలో పుతిన్ అడుగుపెట్టనున్నారు. ఆయన చుట్టూ ఐదు అంచెల భద్రతా వలయం ఉంటుంది. లోపలి అంచెల సెక్యూరిటీ వలయంలో పూర్తిగా రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ సిబ్బంది మాత్రమే ఉంటారు. బయటి అంచెల సెక్యూరిటీ వలయంలో భారత్‌కు చెందిన నేషనల్ సెక్యూరిటీ గార్డ్(ఎన్ఎస్‌జీ) కమాండోలు, దిల్లీ పోలీసులు ఉంటారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్‌పీజీ) భద్రత కల్పిస్తుంటుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ కలిసి ఉన్న టైంలో మాత్రం లోపలి అంచెల సెక్యూరిటీ వలయంలోకి ఎస్‌పీజీ కమాండోలు వస్తారు.

**రష్యన్ సెక్యూరిటీ టీమ్ ఏమేం చేస్తోంది?**

రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ విభాగానికి చెందిన దాదాపు నాలుగు డజన్లకుపైగా అత్యున్నత స్థాయి భద్రతా సిబ్బంది కొన్ని రోజుల క్రితమే దిల్లీకి చేరుకున్నారు. పుతిన్ బస చేయనున్న హోటల్‌ను వారు పూర్తిగా శానిటైజ్ చేశారు. పుతిన్ సందర్శించనున్న ప్రదేశాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా మార్గాల్లో భద్రతా ఏర్పాట్లను, పరిశుభ్రతా చర్యలను చేపడుతున్నారు. అవసరం అనుకున్న అన్ని చోట్లలో జామర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఏఐ టెక్నాలజీతో కూడిన డ్రోన్లు, ముఖ గుర్తింపు కెమెరాలతో పుతిన్ రాకపోకలు సాగించే రూట్లపై కట్టుదిట్టమైన నిఘా పెట్టారు. ‘ఆరస్ సెనట్’ కారులో పుతిన్ ప్రయాణించే మొత్తం రోడ్డు మార్గానికి పెద్దసంఖ్యలో స్నైపర్లు పహారా కాస్తారు. దిల్లీలో పుతిన్ అకస్మాత్తుగా సందర్శించే అవకాశమున్న ప్రాంతాల జాబితాను సైతం సిద్ధం చేసుకొని, ఆయా ఏరియాలను రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ టీమ్ స్కాన్ చేస్తోంది. పుతిన్ భద్రతా ఏర్పాట్లను లైవ్‌లో క్షుణ్ణంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. పుతిన్ చుట్టూ ఐదు అంచెల భద్రతా వలయంలో ఉండే కమాండోలు అందరూ ఈ కంట్రోల్ రూమ్‌తో నిత్యం టచ్‌లో ఉంటారు. గురువారం సాయంత్రం భారత రాజధాని దిల్లీలో పుతిన్ ల్యాండ్ అయిన వెంటనే రష్యన్ ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ టీమ్ యాక్టివేట్ అవుతుంది. 5 అంచెల భద్రతా వలయం సెక్యూరిటీ మిషన్ మొదలవుతుంది.

**పుతిన్ కారు :‘ఆరస్ సెనట్’ విశేషాలు**

పుతిన్ సెక్యూరిటీలో మరో ప్రధానమైన అంశం ‘ఆరస్ సెనట్’ కారు. దీన్ని రష్యా ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ సైంటిఫిక్ రీసెర్చ్ ఆటోమొబైల్ అండ్ ఆటోమోటివ్ ఇంజిన్స్ ఇన్‌స్టిట్యూట్ (నామీ) అభివృద్ధి చేసింది. అయితే తయారుచేసింది మాత్రం రష్యా కంపెనీ ఆరస్ మోటార్స్. లగ్జరీ లిమోజిన్ రకానికి చెందిన ఈ కారును 2018 సంవత్సరం నుంచి పుతిన్ వినియోగిస్తున్నారు. పుతిన్ ఏ దేశ పర్యటనకు వెళ్తే, అక్కడికి విమానంలో ‘ఆరస్ సెనట్’ కారును తీసుకెళ్తుంటారు. ఒక కోటలా టాప్ క్లాస్ సెక్యూరిటీ ఫీచర్లను కలిగి ఉన్నందువల్ల ఈ కారును ‘చక్రాల కోట’ అని పిలుస్తుంటారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, కీలక హోదాల్లో ఉన్నవారి కోసం అత్యంత సురక్షితమైన కార్లను తయారు చేసేందుకు ‘కోర్టెజ్’ పేరుతో ఒక ప్రాజెక్టును రష్యా ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగానే పుతిన్ కోసం ప్రత్యేకంగా ‘ఆరస్ సెనట్’ కారును అభివృద్ధి చేయించారు. ఆసక్తికర విశేషం ఏమిటంటే, ఈ సంవత్సరం ప్రారంభంలో చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రష్యా అధ్యక్షుడితో కలిసి ‘ఆరస్ సెనట్’ కారులో భారత ప్రధాని మోదీ ప్రయాణించారు.

**2 రోజుల పుతిన్ పర్యటన ఇలా!**

గురువారం (డిసెంబరు 4న) సాయంత్రం దిల్లీలో పుతిన్ ల్యాండ్ అవుతారు.

ఆ వెంటనే లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారిక నివాసంలో ప్రైవేటు డిన్నర్‌కు పుతిన్ హాజరయ్యే అవకాశం ఉంది.

శుక్రవారం (డిసెంబరు 5న) ఉదయం దిల్లీలోని భారత రాష్ట్రపతి భవన్‌ను పుతిన్ సందర్శిస్తారు. అక్కడ ఆయనకు సంప్రదాయబద్ధంగా అధికారిక స్వాగతం లభిస్తుంది.

అనంతరం దిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో పుతిన్, మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుగుతాయి.

ఆ తర్వాత పుతిన్, మోదీ కలిసి ‘భారత్ మండపం’లో జరిగే భారత్-రష్యా దేశాల వ్యాపారవేత్తల సదస్సులో పాల్గొంటారు.

తదుపరిగా ‘రష్యా టుడే’ భారత విభాగం కార్యకలాపాలను పుతిన్, మోదీ ప్రారంభిస్తారు.

శుక్రవారం రాత్రి రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చే అధికారిక విందుకు పుతిన్ హాజరవుతారు.

# భారత్‌తో యుద్ధానికి పాక్ ఆరాటం

**ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆధ్వర్యంలో వ్యూహాలు - ఇమ్రాన్ ఖాన్ సోదరి అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు - తన సోదరుడు భారత్ స్నేహం కోరుకున్నట్లు వెల్లడి**



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ హత్యకు గురయ్యారంటూ కొద్దిరోజులుగా జోరుగా వదంతులు నడిచాయి. ఆయన మద్దతుదారులు పెద్ద ఎత్తున ఆందో ళనలకు పిలుపునిచ్చారు. ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఆధ్వర్యంలో హత్య జరిగిందంటూ పుకార్లు నడిచాయి. ఉద్రిక్తతలు తలెత్తడంతో మంగళవారం కుటుంబ సభ్యులు కలిసేందుకు అధికారులు అవకాశం ఇచ్చారు. దీంతో జైల్లో చూసొచ్చాక తన సోదరుడు బాగానే ఉన్నాడని.. మానసి కంగా వేధిస్తున్నారని సోదరి ఉజ్మా ఖానుమ్ ఆరోపిం చారు. మొత్తానికి క్షేమంగా ఉన్నట్లు సమాచారం ఇచ్చింది.

తాజాగా ఇమ్రాన్ ఖాన్ మరో సోదరి అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసిమ్ మునీర్ భారతదేశంతో యుద్ధానికి ఆరాటపడుతున్నాడని ఆరోపించింది. అసిమ్ మునీర్ చాలా తీవ్రవాద ఇస్లామిస్ అని.. భారత దేశంతో యుద్ధం కోసం తహతహలాడాడని చెప్పుకొచ్చింది. తన సోదరుడు ఇమ్రాన్ ఖాన్ “స్వచ్ఛమైన ఉదారవాది”, అని.. భారతదేశంతో స్నేహం చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ అధికారంలో ఉన్నప్పుడు ఎల్లప్పుడూ భారతదేశంతో.. బీజేపీతో స్నేహం చేయడానికి ప్రయత్నించాడని చెప్పుకొచ్చింది. మునీర్ కారణంగానే మే నెలలో భారతదేశంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయని పేర్కొన్నారు. మునీర్ కారణంగా భారతదేశ మిత్రదేశాలు కూడా ఇబ్బంది పడుతున్నాయని వెల్లడించారు. ఇమ్రాన్ ఖాన్‌ను విడిపించడానికి పశ్చిమ దేశాలు ప్రయత్నం చేయాలని అలీమా విజ్ఞప్తి చేశారు.

**జైలులో ఇమ్రాన్ ఖాన్..**

పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ అనేక కేసుల్లో దోషిగా తేలిన తర్వాత ఆగస్టు 2023 నుంచి జైలులో ఉన్నారు. రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు . గత కొన్ని రోజులుగా హత్యకు గురయ్యారంటూ పుకార్లు వచ్చాయి. నెలకు పైగా కలవడానికి కుటుంబానికి అనుమతించలేదు. ఈ నేపథ్యంలో వదంతులు వ్యాపించాయి.

**నేను బతికున్నంత వరకు**

# బెంగాల్‌ను బీజేపీ తాకలేదు..

**సర్ వ్యతిరేక బహిరంగ సభలో మమతా బెనర్జీ**



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా “తెలివైన కుట్ర”కు తెర తీశారని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్పై సీఎం మమతా బెనర్జీ ఆరోపణలు చేశారు. ఇలాంటి ప్రయత్నాలు విజయవంతం కావని ఆమె హెచ్చరించారు. మాల్దా జిల్లాలో సర్ వ్యతిరేక బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఓటర్ల జాబితా ప్రక్రియ నిర్వహించడం ద్వారా బీజేపీ తన సమాధిని తానే తవ్వుకుంటోందని అన్నారు. బీజేపీ బెంగాల్‌ను స్వాధీనం చేసుకోలేదని, బెంగాల్ ప్రజలు ఆ పార్టీకి ఎప్పుడూ మద్దతు ఇవ్వరని, బెంగాల్ బీహార్ కన్నా భిన్నమని మమతా అన్నారు. తాము సర్‌ను వ్యతిరేకించడం లేదంటూనే, ఎన్నికల సమయంలో ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. బెంగాల్‌లో సర్ కారణంగా 39 మంది ప్రాణాలు కోల్పోయారని, 13 మంది ఆస్పత్రుల్లో మృత్యువుతో పోరాడుతున్నారని చెప్పింది. తాను బెంగాల్ ప్రజలకు “కాపలాదారు”ని అని చెప్పారు. బీజేపీ మత శక్తులు ప్రజల్ని విభజించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో కేసు వేశామని, తాను బతికి ఉన్నంత వరకు బెంగాల్‌ను తాకనివ్వనని, తాను మత రాజకీయాలను అనుమతించనని మమతా బెనర్జీ అన్నారు. బీజేపీ ఒక నల్లిపురుగు లాంటిదని, వాటిని తొలగించే వరకు కొరుకుతాయని చెప్పారు. బెంగాల్ ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు తొలగించబడవని, ఎవరూ నిర్బంధ శిబిరాలకు వెళ్లరని ఆమె హామీ ఇచ్చారు.




# దివ్యాంగుల ఆత్మబంధువు చంద్రబాబు

● దివ్యాంగులకు ప్రోత్సాహాలు ● టీడీపీ కేంద్ర కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు పలువురి నేతల ప్రసంగాలు






ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గంథ్రాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ స్వామి, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో దివ్యాంగులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దివ్యాంగులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందని, ట్రై సైకిల్స్ వంటి అవసరాలను తీరుస్తోందని పేర్కొన్నారు. పించన్లు రూ. 3 వేల నుంచి 6వేలకు పెంచి దివ్యాంగులు అభివృద్ధికి కృషి చేస్తోంది. "అర్హులైన వారందరిని గుర్తించి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి , మంత్రి గారు బాధ్యత తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా మీకు అన్ని అందుతాయని హామీ ఇస్తున్నాను అని ఆయన అన్నారు. అనంతరం మంత్రి అనగాని మాట్లాడుతూ..ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. శారీరకంగా ఇబ్బందులు ఉన్నా, సంకల్పానికి ఎక్కడ ఇబ్బందులు లేవు అన్నింటిలో రాణించి దూసుకుపోవడానికి మనందరం సిద్ధంగా ఉన్నాం. దివ్యాంగుల సంకల్పాలను అవకాశాలుగా మార్చుకునే దిశగా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం 17 నెలల్లో విభిన్న ప్రతిభావంతులను ఎలా ఆదుకోవాలని ఒక కార్యాచరణ రూపొందించి క్షేత్ర స్థాయిలో అమలు చేస్తోందన్నారు. మొదటి సంతకంతోనే పెన్షన్లు పెరిగాయి సాధారణ దివ్యాంగుల పెన్షన్ను రూ. 3,000 నుంచి రూ. 6,000 కు పెంచారు. డయాలసిస్ చేయించుకుంటున్న వారికి రూ. 10,000 చేశారు. పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 చేశారు ఇది చంద్రబాబు నాయుడు గారి ఆలోచన అని తెలిపారు. వివిధ వ్యాపారాలు, రంగాలలో దివ్యాంగులు పైకి తీసుకురావడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. త్రీ వీలర్ వెహికల్స్ (త్రిచక్ర వాహనాలు) కోసం దరఖాస్తు చేసుకోమని మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి చెప్పారు. వాహనాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్థిక మంత్రి తో మాట్లాడి రవాణా, వ్యాపారాల్లో ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. దివ్యాంగులకు పెన్షన్ సౌకర్యాన్ని అన్న నందమూరి తారకరామారావు మొదట రూ. 30 తో ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుతం పెన్షన్లను పెంచిన చంద్రబాబు నాయుడు దివ్యాంగుల ఆత్మబంధువు అని కొనియాడారు. గత ఐదేళ్లుగా దివ్యాంగుల పండుగను జరపడానికి జగన్మోహన్ రెడ్డి ఏ రోజు ముందుకు రాలేదు. దివ్యాంగుల పట్ల ఆయన అభిమానం ఏంటో అందరికీ తెలిసిందే అంటూ ఆయన వైసీపీని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల నిర్వహిస్తున్నారు. ఇది కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో తాను ఏ పదవిలో ఉన్నా దివ్యాంగులకే తొలి ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు. దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ స్వామి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దివ్యాంగులను పూర్తిగా విస్మరించిందని, బ్యాక్ లాగ్ పోస్టులు కానీ, అవసరమైన పరికరాలు కానీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పండుగను ఒక వేడుకలాగా నిర్వహిస్తోందని తెలిపారు.




# సహజ ప్రసవాలు పెంచేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి

● 10వ తేదీ నుంచి 370 మంది గైనిక్ వైద్యులకు ప్రత్యేక శిక్షణ ● రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : సహజ ప్రసవాలు పెంచేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కృషిచేస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే గైనికాలజిస్టులకు తొలిసారిగా 'అసిస్టెడ్ వెజైనల్ డెలివరీ' విధానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ విధానంలో ప్రధానంగా వాక్యూం ఎక్స్ట్రాక్షన్ (బిడ్డ తలపై చిన్న కప్పులా ఉండే పరికరం), ఫోర్సెప్స్ (రెండు మెటల్ స్పూన్ ఆకారపు పరికరం) సాయంతో సహజ ప్రసవాలు ఎలా చేయవచ్చోనన్న మెలకువలపై దశల వారీగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 10 నుంచి ప్రారంభమై 6 నెలలపాటు నిర్దేశించిన తేదీల్లో గైనికాలజిస్టులకు శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. గుంటూరు, ఒంగోలు, విశాఖ, కాకినాడ, తిరుపతి నగరాల్లో రెండు దశల్లో సెకండరీ, బోధనాసుపత్రుల్లో పనిచేసే 370 మంది గైనికాలజిస్టులకు ఫెర్నాండెజ్ ఫౌండేషన్, యూనిసెఫ్ సాయంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ బుధవారంనాడొక ప్రకటనలో తెలిపారు. పరికరాలు ఉపయోగించి సహజ ప్రసవాలు చేయడం సాధారణ విషయమే అయినప్పటికీ... ఈ మధ్యకాలంలో తగ్గాయి. సిజేరియన్ ధోరణి పెరగడం, నిర్లిప్తత వంటి కారణాలతో వీటి సాయంతో ప్రసవాలు జరగడంలేదు. వాస్తవానికి ఈ విధానంలో సహజ ప్రసవాలు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ కుటుంబ సభ్యుల నుంచి సహకారం లేకపోవడం ప్రతిబంధకంగా తయారైంది. ఈ నేపథ్యంలో సురక్షిత సహాయక ప్రసవ పద్ధతులను అవలంబించేలా వైద్యులను కార్యోన్ముఖులను చేసేందుకు శిక్షణ కార్యక్రమాలను నిర్ణయించినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. తక్కువ మానవ వనరులు కలిగిన ప్రాంతాల్లో కూడా మహిళలకు మెరుగైన, సమయానుకూలంగా ప్రసూతి సేవలు అందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని వెల్లడించారు. ప్రత్యామ్నాయ సహజ ప్రసవ పద్ధతులపై కూడా గైనికాలజిస్టులకు నిపుణులు ఈ శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నారు. పక్కకు పడుకుని, చేతులపై కూర్చొని, నిల్చొని, ఇతర పద్ధతుల్లో కూడా సహజ ప్రసవాలు జరిగేలా ఎలా చేయవచ్చో నిపుణులు ఈ శిక్షణ కార్యక్రమాల్లో వివరించనున్నారు. ఈ పద్ధతులు అవలంబిస్తే మహిళలకు ప్రసవ వేదన, సమయం తగ్గుతుంది.

**స్టాఫ్ నర్సులకు ఇప్పటికే... ప్రత్యేక మిడ్ వైఫరీ కోర్సు**

సహజ ప్రసవాలు ఎక్కువగా చేయాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఇప్పటికే ఎంపిక చేసిన స్టాఫ్ నర్సులకు 18 నెలల కాల వ్యవధిలో ప్రత్యేక ప్రొఫెషనల్ మిడ్ వైఫరీ కోర్సును నిర్వహిస్తోంది.

కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి ప్రసవాలు జరిగే ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేసే స్టాఫ్ నర్సులకు ఈ శిక్షణ ఇస్తున్నారు. వేతన చెల్లింపులతో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో గుంటూరు, తిరుపతి, శ్రీకాకుళం, నెల్లూరు, కర్నూలు, కాకినాడ నగరాల్లోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో ఈ శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం 172 మంది స్టాఫ్ నర్సులు శిక్షణ పొందుతున్నారు. తొలి బ్యాచ్ కింద శిక్షణ పొందిన 60 మంది స్టాఫ్ నర్సులు పనిచేసే ఆసుపత్రుల్లో గతంతో పోలిస్తే సిజేరియన్లు 9 శాతం వరకు తగ్గాయని వీరపాండియన్ తెలిపారు.

మరోవైపు ప్రసవ సమయంలో జరిగే పెర్నియల్ కోతల్లో 10 శాతం వరకు తగ్గాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు, పర్యవేక్షణను బెస్ట్ ప్రాక్టీసెస్ కింద నెదర్లాండ్ కేంద్రంగా ఉన్న ఇంటర్నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ మిడ్ వైవ్స్ గుర్తించింది.

# పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు బాధ్యతారహితం

● ప్రజల్ని రెచ్చగొట్టడం సరికాదు : ఏపిపిసిసి ఛీఫ్ వైఎస్ షర్మిల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ దిష్టి వ్యాఖ్యలపై షర్మిల స్పందించారు. అన్నాదమ్ముల మాదిరిగా కలిసి ఉన్న తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఇలాంటి మాటలు రెచ్చగొట్టడానికి కారణమవుతాయని షర్మిల విమర్శించారు. పవన్ కళ్యాణ్ బాధ్యతారహితంగా ఈ మాటలు మాట్లాడారని.. వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని సీపీఐ నేత నారాయణ డిమాండ్ చేశారు.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిష్టి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం కొనసాగుతోంది. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించవద్దంటూ జనసేన పార్టీ వివరణ ఇచ్చినప్పటికీ.. ఈ ఈ వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఈ వివాదంపై స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కోనసీమ కొబ్బరికి తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడటం బాధాకరమని షర్మిల అన్నారు. ఇలాంటి మాటలు ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చ గొట్టడమేనని విమర్శించారు. పవన్ కళ్యాణ్ బాధ్యతారాహిత్యానికి ఇది నిదర్శనమన్న షర్మిల.. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య మళ్ళీ ప్రాంతీయ విద్వేషాలను నింపొద్దని సూచించారు.శంకరగుప్తం డ్రెయిన్ కు ఇరువైపులా గట్లు, డ్రెడ్జింగ్ నిర్మాణాలకు పట్టింపు లేకపోతే, సముద్రం నుంచి పైకొస్తున్న ఉప్పు నీళ్లతో లక్షల సంఖ్యలో చెట్లు కూలిపోతే, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని ప్రభుత్వ వైఫల్యాన్ని దిష్టి మీద రుద్దడం సరికాదని వైఎస్ షర్మిల పవన్ కళ్యాణ్కు సూచించారు. మూఢ నమ్మకాలను అడ్డంపెట్టుకుని ప్రజలను కించపరచడం ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్కు సబబు కాదన్నారు. కోనసీమ కొబ్బరిచెట్టుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉప్పునీటి ముప్పును తప్పించాలని.. కొబ్బరి రైతుల కష్టాలకు తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. రూ.3500 కోట్లు వెంటనే కేటాయించి పనులు మొదలు పెట్టాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.




# విశాఖ సాగర తీరంలో సరిహద్దు సమస్య

● మెకనైజ్డ్, సంప్రదాయ మత్స్యకారులకు మధ్య ఘర్షణ ● చేపల వేట విషయంలో ఎన్నాళ్లనుంచో నడుస్తున్న వివాదం
● మరపడవలతో మా పొట్ట కొడుతున్నారని సంప్రదాయ మత్స్యకారుల ఆవేదన

విశాఖపట్నం : విశాఖ సాగర తీరంలో మత్స్యకారుల మధ్య సరిహద్దు వివాదం నెలకొంది. మేకనైజ్డ్ (మర పడవలు) మత్స్యకారులకు, సంప్రదాయ మత్స్యకారులకు మధ్య గత కొంత కాలంగా రగులుతున్న వివాదం మళ్లీ తెర పైకి వచ్చింది. ఎన్నాళ్లనుంచో సముద్రంలో చేపల వేట విషయంలో ఇరువురు మత్స్యకారుల మధ్య వివాదం నడుస్తోంది. ఈ సమస్యకు కుల సంఘం పెద్దలు పరిష్కారం చూపినా వివాదం ఆగకపోవడం వల్ల వీరి మధ్య స్నేహ పూర్వక వాతావరణాన్ని దెబ్బతీస్తోంది.ముదిరిన మత్స్యకారుల వివాదం: పదే పదే విశాఖకు చెందిన మర పడవల మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని భీమునిపట్నం పరిసర ప్రాంత గ్రామీణ సంప్రదాయ మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 3 రోజుల క్రితం మరపడవలకు చెందిన జీపీఎస్లను భీమిలి సాంప్రదాయ మత్స్యకారులు స్వాధీనం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. ఈ వివాదం ఇంతటితో ఆగకుండా ఇరువురు భీమిలి పోలీస్ స్టేషన్లో పరస్పరం ఫిర్యాదు చేసుకోవడంతో ఎప్పుడు ఏ గొడవలు జరుగుతాయో అని గ్రామంలో ఆందోళనకర వాతావరణం నెలకొంది.ఆవేదన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు: సున్నిత సమస్య పైన గొడవలు తలెత్తకుండా మత్స్యశాఖ అధికారులతో సమస్యను పరిష్కరించుకోవాలని భీమిలి పోలీసులు సూచనలు తో ఈ పంచాయతీ మత్స్య శాఖ అధికారుల వద్దకు చేరింది. మరపడవలు యజమానులు ధనవంతులు రాజకీయ పలుకుబడితో వీరిని ఇబ్బంది పెడుతున్నారని సంప్రదాయ మత్స్యకారులు ఓ ప్రక్క ఆరోపణలు చేస్తూనే, మేము బ్రతికేది ఎలా అంటూ వీరు ప్రశ్నిస్తున్నారు. మా పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కంట్రోల్ చేసే వ్యవస్థలు ఏమయ్యాయని ప్రశ్న?: ఓ వర్గం మత్స్యకారుల తీర ప్రాంత చట్టాలను ఉల్లంఘిస్తున్న వారిని కంట్రోల్ చేసే వ్యవస్థలు ఏమయ్యాయని సంప్రదాయ మత్స్యకారులు ప్రశ్నిస్తున్నారు. మరపడవలు నిబంధనలు ప్రకారం కొన్ని నాటికల్ మైళ్లు సముద్రం లోపలికి వెళ్లి వేట చేయవలసి ఉండగా సంప్రదాయ పడవలు వేట చేసే ప్రాంతంలో వీరు కూడా వేటను కొనసాగించడంతో ఈ వివాదం ముదురుతోంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు: కొన్నేళ్ల కిందట మత్స్యకారులు సంప్రదాయ వలలతో సముద్ర అలల్లోకి వెళ్లి చేపల వేట సాగిస్తే జీవనోపాధికి సరిపడా ఆదాయం వచ్చేది. రానురాను చేపల లభ్యత తగ్గిపోవడంతో మత్స్యకారులకు రోజువారీ కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. దీంతో మత్స్యకారులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. కొన్ని పరిస్థితుల దృష్ట్యా కొందరూ వేరే దారి లేక ఉపాధి కోసం పంట కాలువల్లో వేటాడుతున్నారు. ఎక్కువ శాతం మంది చేపల వేటను వదిలి వ్యవసాయ పనులు, ఇతర వృత్తుల వైపు మళ్లుతున్నారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి.

# పవన్ కళ్యాణ్‌ను డిస్మిస్ చేయండి

**మంత్రివర్గం నుంచి తొలగించడమే మార్గం : సీపీఐ నారాయణ**



అమరావతి: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని సీపీఐ నేత నారాయణ డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం పదవికి అనర్హుడని నారాయణ అన్నారు. వెంటనే పవన్ కళ్యాణ్ను మంత్రి వర్గం నుంచి తొలగించాలని నారాయణ డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాలలోని ప్రజల మధ్య చిచ్చు పెట్టేవిలా ఉన్నాయని నారాయణ మండిపడ్డారు. తెలుగు ప్రజల ఐక్యతకు భంగం కలిగించేలా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపించారు.సాంకేతికంగా విడిపోయినా కూడా.. తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసే ఉన్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ అప్పట్లో చేగువేరా ఆదర్శం అన్నారని, ఇప్పుడు సావర్కర్ను భుజాన వేసుకున్నారని నారాయణ మండిపడ్డారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలకు తగడని, వెంటనే ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించాలని నారాయణ డిమాండ్ చేశారు.

# రేపు డయల్ యువర్ ఈవో

తిరుమల : డయల్ యువర్ ఈవో కార్యక్రమం డిసెంబర్ 5వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో శ్రీ అనిల్కుమార్ సింఘాల్ గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

# ఇక విద్యార్థుల మార్కుల ఆధారంగానే టీచర్లకు గ్రేడ్లు

**టెన్త్ పరీక్షలపై సర్కార్ కీలక నిర్ణయం..**

అమరావతి : పదో తరగతి విద్యార్థులు సాధించిన సరాసరి మార్కులను ప్రామాణికంగా తీసుకుని.. ఆయా సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులకు గ్రేడింగ్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. ఇకపై ఉపాధ్యాయ అవార్డుల ఎంపికలో కూడా ఇదే విధానాన్ని తప్పనిసరిగా అనుసరించనున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. బోధన నాణ్యతను మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో.. సోమవారం రాష్ట్ర ఉన్నతాధికారులు ఆన్లైన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ, ఇన్విజిలేషన్, మూల్యాంకనం, విద్యార్థుల పర్యవేక్షణ తదితర అంశాలపై పలు కీలక సూచనలు జారీ చేశారు.ఇకపై పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీల కేటాయింపును.. పూర్తిగా రాష్ట్ర స్థాయిలోనే చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో జరిగే ఈ ప్రక్రియలో కొన్ని చోట్ల అవకతవకలకు అవకాశముంటుందని గుర్తించిన ప్రభుత్వం, ఇకపై కేంద్ర స్థాయి నియంత్రణను తీసుకురావాలని నిర్ణయించింది. అదే విధంగా, జవాబు పత్రాల మూల్యాంకనానికి అవసరమైన ఉపాధ్యాయులను కూడా రాష్ట్ర కార్యాలయం నుంచే ఎంపిక చేయనున్నారు.ఒక్కో జవాబు పత్రాన్ని పరిశీలించేందుకు కనీసంగా 12 నుంచి 15 నిమిషాల సమయం కేటాయించాల్సిందేనని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తొందరపాటు మూల్యాంకనం వల్ల విద్యార్థులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి జవాబు పత్రాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించాలని సూచించారు. మూల్యాంకనంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ నెల 15వ తేదీ తర్వాత పదో తరగతి విద్యార్థులను ఎటువంటి ఇతర కార్యక్రమాలకు వినియోగించరాదని పాఠశాలలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సభలు, శిక్షణ శిబిరాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల పేరుతో విద్యార్థుల చదువుకు భంగం కలిగించరాదని అధికారుల సూచన. ప్రతి రోజూ పరీక్షలు నిర్వహించి, వాటి మార్కులను తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు.రోజువారీగా నిర్వహించే స్లిప్ టెస్ట సమాధాన పత్రాలను పబ్లిక్ పరీక్షల ముగింపు వరకు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. అవసరమైతే



ఈ పత్రాలను పరిశీలించి విద్యార్థుల అకాడమిక్ ప్రగతిపై సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల బలహీనతలను గుర్తించి తగిన మార్గదర్శనం అందించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా, ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు నిర్వహించే ఎఫ్ఎల్ఎన్ సర్వేను కూడా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమగ్రంగా చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. కేవలం గణాంకాల కోసం కాకుండా, పిల్లల చదువు, లెక్కల ప్రాథమిక స్థాయిని పటిష్టం చేసే దిశగా ఈ సర్వే ఉపయోగపడేలా విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

సిఎస్‌ను కలిసిన ఏపీ అంధుల

# అసోసియేషన్ ప్రతినిధి బృందం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అంధుల క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ను కలిసింది.ఇటీవల అంధ మహిళల ప్రపంచ క్రికెట్ కప్ గెలుగుకున్నఈబృందం టీమ్ కెప్టెన్ దీపిక మరియు టీం సభ్యురాలు కరుణ కుమారి నేతృత్వంలో సిఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసింది.ఈ సందర్భంగా అంధుల క్రికెట్ టీమ్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన అంధులైన క్రికెటర్లకు ప్రభుత్వం నుండి తగిన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.సిఎస్ ను కలిసిన వారిలో ఎపి క్రికెట్ బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్న శరత్బాబు,కార్యదర్శి జి.రవీందర్,కోచ్ మరియు ట్రెజరర్ అయిన అర్జున్ అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి,టి20 ప్రపంచ కప్ బ్లైండ్ క్రికెట్ ఇండియా కెప్టెన్ దీపిక టిసి,టి20 ప్రపంచ కప్ బ్లైండ్ క్రికెట్ స్టార్ ప్లేయర్ కరుణ కుమారి,టీం ఇండియా మేనేజర్ శికా శెట్టి,బోర్డు మేనేజర్ కె.కీర్తన,మెడికల్ హెడ్ డాక్టర్ జింకా లక్ష్మీ ప్రసన్న,లక్ష్మీ నారాయణ్ కుర్రా బెంగళూరు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల ఫలితాల విడుదల




ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : అక్టోబర్ లో నిర్వహించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫలితాలను గురువారం విడుదల చేయనున్నట్లు స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ చైర్మన్ తెలియజేశారు. స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు వెబ్ సైట్ లో ఫలితాలను విడుదల చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు . వీటికి సంబంధించి అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను సంబంధిత వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. వాటిలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు వెరిఫికేషన్ రీకౌంటింగ్ చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఒక్కొక్క పేపర్ కు వెయ్యి రూపాయల చొప్పున ఫీజు చెల్లించి వెరిఫికేషన్ మరియు రికౌంటింగ్ కు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9441450639 హెల్ప్ లైన్ నంబర్ సంప్రదించాలని తెలిపారు.

## శ్రీకపిలేశ్వరాలయంలో ఘనంగా కృత్తికా దీపోత్సవం



తిరుపతి : తిరుపతి శ్రీ కపిలేశ్వరాలయంలో కృత్తిక నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం కృత్తికా దీపోత్సవం ఘనంగా జరిగింది. సాయంత్రం గర్భాలయంలో, ఆ తరువాత శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయ గోపురం, శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయ గోపురం, ధ్వజస్తంభంపైన దీపారాధన చేశారు. ఈ సందర్భంగా ఊంజల్ మండపంలో ఆకట్టుకునేలా శివలింగం, శూలం ఆకృతిలో ప్రమిదలు వెలిగించారు.ఆ తరువాత జ్వాలాతోరణం వెలిగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ కెపి చంద్రశేఖర్, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## రాజధానిలో 30 శాతం గ్రీనరీకి ప్రాధాన్యం

● గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్కు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన ● రైతు సమస్యలు ఒక్కోటిగా పరిష్కరిస్తున్నాం ● వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధి ● 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్లో పచ్చదనం : మంత్రి నారాయణ



అమరావతి : రాజధాని అమరావతిలో పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయ ణ స్పష్టం చేశారు. 30 శాతం గ్రీనరీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తు న్నామని చెప్పారు. 133.3 కి.మీ. పరిధిలో ప్లానిటేషన్ ప్రణాళిక రూపొందించినట్లు మంత్రి వెల్లడిం చారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడారు.ఇందుకు అనుగుణంగా వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధి చేపడుతున్నామని వివరించారు. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండల్లో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్కు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. వచ్చే జనవరి నెలాఖరుకల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీజన్లో వచ్చే ఫ్లవర్స్ ప్రకారం బ్యూటిఫికేషన్ ఉంటుందన్నారు. 22 రోడ్లలో రెండువైపులా బఫర్ జోన్లో గ్రీనరీ అభివృద్ధి జరుగుతోంది. రైతు సమస్యలు ఒక్కొకటిగా పరిష్కారం జరుగుతున్నాయని చెప్పారు. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణకు సహకరించని రైతుల్ని ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తామని తేల్చి చెప్పారు. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.అమరావతిలో 30 శాతం గ్రీనరీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాం. 133.3 కి.మీ. పరిధిలో ప్లాంటేషన్ ప్రణాళిక రూపొందించాం. వివిధ ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధి చేపడుతున్నాం. శాఖమూరు, కృష్ణాయపాలెం, నీరుకొండల్లో గ్రీన్ అండ్ బ్లూ కాన్సెప్ట్కు ప్రణాళిక రూపకల్పన చేశాం. వచ్చే జనవరి నెలాఖరుకల్లా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తాం. రైతు సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం జరుగుతోంది. 29 గ్రామాల పరిధిలో భూ సమీకరణకు రైతులకు ఇవాళ్టికీ విజ్ఞప్తి చేస్తున్నాం. రైతులు ముందుకు రాకుంటే భూసేకరణకు వెళ్తాం. సీఆర్డీఏ కార్యాలయంలోనే రైతుల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం. – నారాయణ, మంత్రి 7 గ్రామాల పరిధిలో: ఇటీవలే రాజధానిలో రెండోవ విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ చేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు. అదే విధంగా గుంటూరు జిల్లా తుల్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూసమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఏడు గ్రామాల్లో కలిపి పట్టాభూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్కు అప్పగిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది.ఏడు గ్రామాల పరిధిలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను కలుపు కుంటే మొత్తం 20,494 ఎకరాల భూమి అందుబాటులోకి రానుందని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు సీఆర్డీఏ కమిషనర్ తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

సూర్య www.suryaa.com

# సినిమా

# 'ఆంధ్ర కింగ్ తాలూకా' కు ఆడియన్స్ అదిరే రెస్పాన్స్ – రామ్ పోతినేని



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషించారు. ఈ చిత్రం నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలై బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా థాంక్ యూ మీట్ ని నిర్వహించారు.

హీరో రామ్ పోతినేని మాట్లాడుతూ... రివ్యూవర్స్ కి థాంక్స్ చెప్పాలి. చాలా ఏళ్ల తర్వాత చాలా మంచి పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. సినిమా మీ అందరికీ నచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా బ్యూటిఫుల్ సినిమా. ఎక్కువ మంది జనాలు చూడాలనే మైండ్ సెట్ తోనే తీసాం. కొన్ని పరిస్థితుల వల్ల నవంబర్ ఎండ్ లో రిలీజ్ చేయాల్సి వచ్చింది. అయితే మాకు ఆడియన్స్ మీద పూర్తి నమ్మకం ఉంది. ఎప్పుడు చేయనంతగా సినిమాని ప్రమోట్ చేశాం. ఎందుకంటే నాకు అంత పర్సనల్ కలెక్షన్ ఉంది, ఇప్పటివరకు చాలా ఎమోషన్స్ చూసాం. కానీ స్టార్ అండ్ ఫ్యాన్ కు మధ్య ఉన్న ఎమోషన్ చెబుతూ, హ్యూమన్ ఎమోషన్ కూడా టచ్ చేసిన సినిమా ఇది. ఇలాంటి ఎమోషన్ ప్రపంచంలో ఎక్కడా లేదు. మన తెలుగు సినిమాకే సొంతం. ఒక సినిమా చేస్తున్నప్పుడు హిట్టా ఫ్లాపా అనేది అనే భయమేస్తుంది. కానీ ఈ సినిమా చేసినప్పుడు మాత్రం ఇది మంచి సినిమా అని వెంటనే తెలుసుకుంటారా కొంచెం లేటుగా తెలుసుకుంటారా అనేది చూడాలని అనిపించింది. రెగ్యులర్ కమర్షియల్ సినిమా లాగా మొదటి రోజే కొట్టేయాలనే ప్లానింగ్ లో లేము. ఫస్ట్ వీక్ స్లోగా ఉంటుంది, నెమ్మది నెమ్మదిగా పిక్ అప్ అవుతుందని నమ్మకంతో తీసిన సినిమా. ఈ సినిమాని మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆడియన్స్ నుంచే రెస్పాన్స్ వస్తుంది. టిఎఫ్ఐ ఫెయిల్ అయ్యిందనే మాట కూడా వినిపిస్తుంది. కానీ నేను నమ్మేదేంటంటే టిఎఫ్ఐ ఎప్పుడు కూడా ఫెయిల్ అవ్వదు. మనం సినిమా లవర్స్ మంచి సినిమాకి గుర్తింపు వస్తూనే ఉంటుంది. సినిమా పదిమంది చూస్తే 9 మందికి నచ్చింది. అన్ సీజన్ వల్ల పదిమంది చూశారు. ఈ సినిమాకి లాంగ్ రన్ ఉంటుంది అని నమ్ముతున్నా. 100 మంది చూస్తే 90మందికి నచ్చుతుందని నమ్మకంతో ఉన్నాం. నవంబర్ అయిపోయింది. ఎక్కువ మందికి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని మా ఉద్దేశం. మరింత మంది వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాం. ఒక హానెస్ట్ సినిమా తీయడానికి ధైర్యాన్ని ఇచ్చిన సినిమా ఇది. వివేక్ మర్విన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాలో అండర్ కరెంట్ గా అద్భుతమైన మెసేజ్ ఉంది మంచి స్ఫూర్తితో బయటికి వచ్చే కంటెంట్ ఉంది. పదిమందిలో తొమ్మిది మంది అది ఫీలయ్యారు. నాకు సినిమా గురించి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తూనే ఉంది. చాలా మెసేజ్లు వచ్చాయి మహేష్ హానెస్ట్ ఫిలిం మేకర్. తెలుగు సినిమాకి మహేష్ లాంటి ఫిలిం మేకర్స్ కావాలి. భాగ్యశ్రీ గ్లామర్ గా కనిపిస్తూనే అద్భుతమైన పర్ఫామెన్స్ ఇస్తుంది. ప్రమోషన్స్ లో కూడా చాలా సపోర్ట్ చేసింది. ఆంధ్ర కింగ్ తాలూకా మనసుకు చాలా దగ్గరైన సినిమా. సెకండ్ వీక్ అద్భుతంగా ఉండబోతుంది. ఇంకా ఎక్కువ మంది సినిమా చూసి ఒక మంచి అనుభూతిని పొందుతారని నమ్మకం ఉంది. తెలుగు సినిమా లవర్స్ అందరు కూడా ఈ సినిమాకి వచ్చి ఈ ఎమోషన్ ని ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను.



స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ "వా వాతియార్" తెలుగు ప్రేక్షకుల ముందుకు "అన్నగారు వస్తారు" టైటిల్ తో రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. "అన్నగారు వస్తారు" సినిమాను ఈ నెల 12న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని

## 'అన్నగారు' లిరికల్ సాంగ్

ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. "అన్నగారు వస్తారు" రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ తో పాటు ఈ చిత్రం నుంచి 'అన్నగారు' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్‌ను సంతోష్ నారాయణన్ ఛాట్ బస్టర్ ట్యూన్ తో కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించారు. ఎస్.పి. అభిషేక్, హరిప్రియ ఎనర్జిటిక్ గా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - 'అన్నగారు, అన్నగారు..ఆల్రెడీ నే రిచ్ కిడ్డు, పాన్ ఇండియా మూవీ ప్లాన్ చేశా, రాజమౌళికి ఫోన్ చేసి నా మీద బయోపిక్ ఒకటి తీయమంటున్న..' అంటూ కలర్ ఫుల్ మేకింగ్‌తో ఆకట్టుకుంటోంది పాట. రీసెంట్‌గా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రిలీజ్ చేసిన "అన్నగారు వస్తారు" సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రమోషనల్ కంటెంట్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే ఈ సినిమా హీరో కార్తి కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్ అవుతుందనే ఎక్స్ పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

## డిసెంబర్ 12న ఘంటసాల బయోపిక్

తెలుగు సినిమా తొలితరం నేపథ్యగాయకులలో ఒకరు, దిగ్గజ సంగీత దర్శకుడు, తన విలక్షణమైన బాణీలతో కోట్లాది మంది ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న ఘంటసాల బయోపిక్ రూపొందించారు దర్శకుడు సి.హెచ్. రామారావు. ఘంటసాల జీవితాన్ని ఆధారంగా చేసుకుని, ఆయన లైఫ్ లోని విభిన్న ఘట్టాలను ఈ సినిమాలో కళ్ళకు కట్టినట్లు చూపించి కేవలం ప్రివ్యూ షోలతోనే ప్రేక్షకుల చేత ఔరా అనిపించారు. ఈ జీవిత చరిత్రాత్మక చిత్రం ఆదిలోనే ఘనమైన స్పందనను పొందుతోంది. ఘంటసాల గారి వీరాభిమానుల కోరిక మేరకు



లండన్, సింగపూర్, ఆస్ట్రేలియా, అమెరికా వంటి దేశాల్లో ప్రత్యేక ప్రీవ్యూ షోలు నిర్వహించగా.. అక్కడి భారతీయులు ఈ చిత్రాన్ని చూసి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "ఘంటసాల గారి గాత్రం, గౌరవం, మహిమను మరోసారి అనుభవించే అవకాశం ఇచ్చింది" అని వాళ్లంతా అక్కడి మీడియాకు వెల్లడించారు. లెజెండ్ ఘంటసాల బయోపిక్ ఇంత గ్రాండ్ గా, ప్రతి ఒక్కరికీ చేరువయ్యేలా చేసిన దర్శకుడు సి.హెచ్. రామారావు ప్రతిభను అంతా మెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమాను తెలుగు ప్రేక్షకుల కోసం, వరల్డ్ వైడ్ ఆడియన్స్ కోసం డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సిద్ధం చేశారు మేకర్స్. అదేవిధంగా విడుదలకు ముందు గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్నారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుంది. ఘంటసాల అమరగానాన్ని, ఆయన అసామాన్య జీవితాన్ని మరోసారి గుర్తు చేసేలా రూపొందించిన ఈ సినిమా కోట్లాది మంది ప్రేక్షకుల చేత చప్పట్లు కొట్టిస్తుందని బలంగా నమ్ముతున్నారు మేకర్స్.

## 'లైఫ్' షూటింగ్ షెడ్యూల్ పూర్తి



కుంభమేళా ఫేమ్ మోనాలిసా కథానాయికగా నటిస్తున్న చిత్రం లైఫ్. సాయిచరణ్ హీరోగా వెంగమాంబ క్రియేషనర్స్ బేనర్ పై రూపొందుతున్న ఈ సినిమాకి శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్నారు. అంజన్న నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకుంది. త్వరలోనే రెండో షెడ్యూల్ ప్రారంభించనున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సయాజీ షిండే, సీనియర్ నటుడు సురేష్, ఆమని, తులసి, రచ్చ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మురళీ మోహన్ రెడ్డి డీవోపీగా పని చేస్తున్నారు. సుకుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. బేబీ సురేష్ ఆర్ట్ డైరెక్టర్.

## 20 కోట్ల భారీ బడ్జెట్‌తో క్లైమాక్స్ నాగబంధం సీక్వెన్స్

యంగ్ హీరో విరాట్ కర్ణ, అభిషేక్ నామా దర్శకత్వం దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న పాన్-ఇండియా ఎపిక్ మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నాగబంధంతో అలరించబోతున్నారు. నాగబంధం డివైన్, యాక్షన్, అద్భుతమైన విజువల్ ఫీస్ట్ తో ఒక మ్యాసివ్ సినిమాటిక్ వండర్‌గా రూపొందుతోంది. ప్రస్తుతం టీం నానక్‌రామగూడలోని రామానాయుడు స్టూడియోలో గూస్‌బంప్స్ పుట్టించే క్లైమాక్స్ సీక్వెన్స్ చిత్రీకరిస్తోంది. ప్రేక్షకులకు అద్భుతమైన విజువల్ అనుభూతిని అందించేందుకు మేకర్స్ భారీగా ఖర్చు చేస్తున్నారు. కేవలం క్లైమాక్స్ కోసమే 20 కోట్లు ఖర్చు చేస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటివరకు నిర్మించిన అత్యంత ఖరీదైన క్లైమాక్స్ సీక్వెన్స్‌లలో ఒకటిగా నిలుస్తోంది. ఓ మహాద్వారం చుట్టూ రూపుదిద్దుకున్న ఈ క్లైమాక్స్ సెట్ కథలోని భావోద్వేగం, డ్రామా విజువల్ గా అద్భుతంగా చూపించేలా డిజైన్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ అశోక్ కుమార్ తన బృందంతో కలిసి సెట్లోని ప్రతి అంశాన్ని అత్యున్నత ప్రమాణాలతో నిర్మించి, కథనం స్థాయిని మరింతగా పెంచేలా కేర్ తీసుకున్నారు. అద్భుతమైన యాక్షన్‌కు ప్రసిద్ధిగాంచిన థాయ్ స్టంట్ మాస్టర్ కేచా ఖాంఫాక్‌డీని టీం ప్రత్యేకంగా ఎంపిక చేశారు. ఆయన బ్రెత్ టేకింగ్ యాక్షన్ కొరియోగ్రఫీతో సీక్వెన్స్ ని గ్రాండ్ గా తీర్చిదిద్దుతున్నారు. ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేసే స్టంట్స్, యాక్షన్ సన్నివేశాలతో ఈ సీక్వెన్ అద్భుతంగా, విజువల్‌గా మైండ్ బ్లోయింగ్ గా వుండబోతోంది. నాగబంధంలో నభా నటేష్ , ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తున్నారు, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ,బి.ఎస్. అవినాష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## 'ఓ..! సుకుమారి' ఆకట్టుకునే టైటిల్ పోస్టర్



యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తమ తమ చిత్రాలు 'ప్రీ వెడ్డింగ్ షో', 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ విజయాలు అందుకున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరూ కలిసి ఓ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చేస్తున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్ లో రూపొందుతన్న చిత్రమిది. మేకర్స్ ఈ చిత్రం టైటిల్ 'ఓ.! సుకుమారి'ని రివిల్ చేశారు. ఆకట్టుకునే పోస్టర్‌ను మేకర్స్ ఆవిష్కరించారు. ఇందులో నీలిరంగు హృదయ చిహ్నాన్ని ఒక అద్భుతమైన నారింజ రంగు మెరుపుతో డివైడ్ చేశారు. గ్రామ ప్రజలు పరిగెడుతూ కనిపంచడం కథలోని ఊహించని మలుపులను సూచిస్తుంది. ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం సినిమాకి పని చేస్తోంది. రజాకార్, పోలిమేర చిత్రాలకు సినిమాటోగ్రఫీ చేసిన సి.హెచ్. కుషేందర్ ఈ చిత్రానికి కెమెరామ్యాన్. ఎం.ఎం. కీరవాణి శిష్యుడు భరత్ మంచిరాజు సంగీతం సమకూరుస్తారు. బలగం ఫేం తిరుమల ఎం. తిరుపతి ఆర్ట్ డైరెక్టర్, క చిత్రానికి ఎడిటింగ్ చేసిన శ్రీ వరప్రసాద్ ఎడిటర్. స్వయంభు చిత్రానికి పని చేస్తున్న అను రెడ్డి అక్కటి ఈ చిత్రానికి కాస్ట్యూమ్ డిజైనర్. పాపులర్ లిరిక్ రైటర్ పూర్ణచారి ఈ చిత్రంలోని పాటలు రాస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'ద్రౌపది 2' నుంచి 'నెలరాజె..' అనే మెలోడీ



నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మింస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2'. ఈ మూవీని మోహన్. జి తెర కెక్కిస్తున్నారు.ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవే గంగా జరుగుతోంది. త్వర లోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ద్రౌపది పాత్రలోని రక్షణ చంద్రచూడన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రీసెంట్‌గానే విడుదల చేయగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి 'నెలరాజె..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. అమ్మాయి కాబోయే వరుడి మనసులో ఊహించుకుంటూ పాడే పాట అది. జిబ్రాన్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ సినిమాలోని ఈ సాంగ్‌ను సామ్రాట్ రాయగా పద్మలత పాడారు. ఈ మెలోడీ ట్యూన్, లిరిక్స్ అన్నీ హృదయానికి హత్తుకునేలా ఉన్నాయి. యాక్షన్ సంతోష్ స్టంట్స్ కంపోజ్ చేస్తోన్న ఈ సినిమాకు పిలిప్ ఆర్.సుం దర్ కెమెరామెన్‌గా, దేవరాజ్ ఎస్ ఎడిటర్‌గా, ఎస్ కే ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

## అందం,అభినయంతో ఆకట్టుకుంటున్న నటి పోతన హేమ



రంగుల ప్రపంచంలోకి దూసుకొచ్చింది ఓ తార.. ఆటంకాలు, అడ్డంకులు దాటుకుని ఆత్మవిశ్వాసంతో సినీ ప్రయాణం చేస్తోంది యువనటి హేమ పోతన. అందం-అభినయంతో సినీ రంగంలో బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుంటోంది. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయినా, దుఃఖాన్ని బలంగా మార్చుకుని జీవితాన్ని స్వయంగా తీర్చిదిద్దుకుంటోంది. విజయవాడకు చెందిన హేమ చిన్నప్పటి నుంచే జిజ్ఞాస, ధైర్యం అనే రెండు విలువలను ఒడిసిపట్టుకుని పెరిగింది. తల్లిదండ్రులు లేని లోటు ఉన్నప్పటికీ, బాధకు లోనవకుండా, "నా జీవితాన్ని నేను నిర్మించుకుంటాను" అనే స్పష్టమైన సంకల్పంతో హైదరాబాదులో అడుగుపెట్టింది. ఆ ధైర్యమే 2013లో ఆమెను మిస్ హైదరాబాద్ కిరీటం దక్కేలా చేసింది. అక్కడి నుంచి ఆమె ప్రయాణం కొత్త మలుపు తీసుకుంది. సినిమాలపై మక్కువతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన హేమ, 100% లవ్, చలాకీ, కాఫీబార్, రాజ్.. తదితర సినిమాల్లో నటించి తన నటన ప్రతిభను చూపించింది. ఒక రోజు జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఆమె జీవితాన్ని పూర్తిగా కుదిపేసింది. డాక్టర్లు కూడా చేతులెత్తేసేంత తీవ్ర పరిస్థితి. కానీ ఆమె మాత్రం ఓడిపోలేదు. మళ్లీ నిలబడింది. ఆ ప్రమాదం ఆమెను ఆపలేదు – మరింత శక్తివంతురాలిని చేసింది. తాజాగా హేమ 'మదం' అనే గ్రామీణ నేపథ్య చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తోంది. కథలో భావోద్వేగం, నటనకు విపరీతమైన స్కోప్ ఉన్న ఈ సినిమాతో తన ప్రతిభను మరొక మెట్టుకు తీసుకెళ్లాలని ఆమె లక్ష్యం. సినీ ఇండస్ట్రీలో గాడ్‌ఫాదర్ లేకపోయినా, తన ఆత్మవిశ్వాసం, పట్టుదల, కష్టపడే స్వభావం ఆమెను ఇండస్ట్రీలో వరుస అవకాశాలు దక్కించుకునేలా చేశాయి.

## స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే...

బాలీవుడ్‌లోనే కాకుండా ప్రస్తుతం అన్ని సినిమా ఇండస్ట్రీలో కూడా తృప్తి డిమ్రి గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమాలు ఈమె పోషించిన పాత్ర చిన్నదే అయినప్పటికీ చాలా పెద్ద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది అనే విషయం అందరికీ తెలిసిందే. యానిమల్ సినిమా తర్వాత తృప్తి డిమ్రి ఏకంగా 10 సినిమాలను చేసింది. అందులో ఎక్కువ శాతం గ్లామర్ రోల్స్ ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆమె క్రేజీ ఎప్పటికప్పుడు పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఈమె ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి గంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే స్పిరిట్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై సినిమాను ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ప్రారంభం కావడంతో తృప్తి డిమ్రి కూడా సంతోషం వ్యక్తం చేసింది. సోషల్ మీడియాలో తృప్తి డిమ్రి... వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉండే తృప్తి డిమ్రి మరోవైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అభి మానులతో టచ్‌లో ఉంటుంది. ఎప్పటికప్పుడు తన అందమైన ఫోటో లను షేర్ చేయడం మాత్రమే కాకుండా తన రొటీన్ లైఫ్ ఫోటోలను వీడియోలను అభిమానులతో పంచుకోవడం మనం చూస్తూ ఉంటాం.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044